కర్నూలు | నంద్యాల
వార్త
7 డిసెంబర్ , 2023 గురువారం పేజీలు 4

# అంగరంగ వైభవంగా.. శ్రీ సీతారాముల కళ్యాణం

## : ముగిసిన విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం

**జూపాడుబంగ్లా, డిశంబర్ 6 ,ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామంలో శ్రీసీతారామలక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండ రామస్వామి వారి నూతన ఆలయ బింబ ప్రతిష్టా మహాసంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. అనంతరం ఓంటి మిట్ట శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో సాయంత్రం నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవ అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా పరిషత్ ప్రాంగణం కళ్యాణ శోభతో కళకళలాడింది. ఆకాశమంత పందిరి..భూదేవంత పీట..పచ్చని తోరణాలు స్వాగతం పలుకుతుండగా..మంళవాయిద్యాల నడుమ పల్లకీలో శ్రీరామ చంద్రడ్ని కళ్యాణ మండపానికి తరలించారు. మండపానికి చేరుకున్న సీతమ్మ తల్లిని దర్శించుకుని భక్తులు పారవశ్యంలో మునిగిపోయారు. విష్ణు స్వరూపుడైన శ్రీరామునికి..శ్రీలక్ష్మీదేవి ప్రతిరూపమైన సీతమ్మనిచ్చి కన్యాదానం నిర్వహించారు. వేద మంత్రాల మధ్య శ్రీరాముడు సీతమ్మకు మంగళ సూత్రధారణ చేశాడు. ఈ సందర్భంగా శ్రీ సామివార్లను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఎంపి వేమురెడ్డి ప్రభాకరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నారాపరెడ్డి మౌర్యలు శ్రీ స్వామి వార్లను దర్శించుకున్నారు.నూతన దేవాలయ నిర్మాణ కార్యక్రమం గ్రామ పెద్దలు, టిడిఈఓ ధర్మారెడ్డిల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తహాశీల్ధార్ పుల్లయ్య యాదవ్, తర్తూరు సర్పంచ్ నాగిరెడ్డి, నరేద్దుల శ్రీనివాసులు రెడ్డి, ఈడుల నారాయణ రెడ్డి, ఈడుల ఈశ్వర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## నిబంధనల పేరుతో నిలువునా..
# మోసం చేస్తున్న ప్రభుత్వం

**- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి**

**అవుకు, డిసెంబర్6, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలో బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజావేదిక పై గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇళ్ల పట్టాలు పేద ప్రజలకు పంచకుండా ఒక వర్గానికే పంచుకోని పేదప్రజలను మోసం చేశారని ఆయన ఆరోపించారు.గత నాలుగున్నరేళ్లుగా అవుకులో అభివృద్ధి అనేది లేకుండాపోయిందని ఎక్కడ చూసిన దారుణంగా రోడ్లు,మురికి కుప్పలు తయారయ్యాయని డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉందని ఆయన తెలియజేశారు. సంక్షేమపథకాలను నిబంధనల పేరుతో తూట్లుపొడిచి పేద ప్రజలను నిలువునా వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు.ఎస్సార్బీసీకి సంబంధించిన ఇళ్లపట్టాల్లో ఎటువంటి అనువైన యోగ్యంకానివి ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అలాగే డీ పట్టాలను రైతులకు ఇచ్చినవి అనువైనవికావని వ్యవసాయానికి పనికిరావని అలాంటి భూములు ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి మండిపడ్డారు.ఇంట్లో ఫ్యాన్ వేయాలంటేనే భయపడే విధంగా విద్యుత్ బిల్లులు ...

2లో



# ఆన్‌లైన్‌లో వల..చిక్కారో విలవిల...!

- వలంటీర్లే టార్గెట్‌గా సైబర్‌క్రైమ్ మోసాలు
- అమరావతి స్పందన నుండి మాట్లాడుతున్నామంటూ బురిడీ
- అమ్మఒడి,చేయూత నగదు జమ చేస్తామంటూ ఖాతాల్లో నగదు చోరీ

**గత కొద్ది రోజులుగా సైబర్‌క్రైమ్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. వీటి పై పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పిస్తున్నా ఏదో ఒక చోట అమాయకులైన ప్రజలు సైబర్ నేరాగాళ్ల ఉచ్చులో పడి విలవిలాడుతున్నారు. నేటి సమాజంలో మొబైల్ వినియోగం సామాజిక మాధ్యమాలతో ప్రపంచం మన అరచేతిలో ఇమిడినట్లు ఉంది. ఇదే సాంకేతికతను అడ్డుపెట్టుకుని సైబర్ నేరాగాళ్లు తమ ప్రతాపాన్ని చూపుతున్నారు. తాజాగా గత రెండు రోజుల వ్యవధిలోనే గ్రామ వలంటీర్లే టార్గెట్‌గా సైబర్ నేరాగాళ్లు రెచ్చిపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.**

**కొలిమిగుండ్ల,డిసెంబర్6,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని నలుగురు వ్యక్తుల నుండి సుమారు రూ.80వేలు సైబర్‌క్రైమ్ ద్వారా కొట్టివేసిన సంఘటన బుధవారం వెలుగుచూసింది.అమరావతి స ్పందన నుండి మాట్లాడుతున్నామంటూ వలంటీర్లకు ఫోన్లు చేసి వారికి సంబంధించిన ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకుని వారి ఖాతాలో నగదును కొట్టివేశారు.మండలంలోని పెట్నికోట గ్రామానికి చెందిన గ్రామ వలంటీర్ ఉసేనమ్మకు అగంతకుడు ఫోన్‌చేసి అమరావతి నుండి మాట్లాడుతున్నామని మీకు సంబంధించిన లబ్ధిదారులకు ప్రభుత ్వ పథకాలు పెండింగ్ ఉన్నాయని వాటిని క్లియర్ చేస్తామంటూ లబ్ధిదారుల నంబర్లు తీసుకున్నారు.వెంటనే సంబంధిత లబ్ధిదారులకు ఫోన్‌చేసి మీ వలంటీర్ ద్వారా మీకు రావాల్సి న ప్రభుత్వ పథకాల పెండింగ్ తెలుసుకున్నామని రూ.16వేలు నగదు తమ ఖాతాలో జమచేస్తే మీకు ఈ రూ.16వేల నగదుతోపాటు మీ పథకాలకు సంబంధించిన సొమ్ము తిరిగి మీ ఖాతాల్లో జమ అవుతుందని తెలపడంతో బాధితురాలు చాకలి నరసమ్మ కుమారుడు శివయ్య ఆ మొత్తాన్ని జమ చేశాడు.అదే గ్రామానికి చెందిన గొంగటి రామేశ్వరరెడ్డి నుండి కూడా ఇదే తరహా మోసానికి పాల్పడి రూ.54వేలు ఆయన ఖాతా నుండి చోరీ చేసినట్లు వాపోయారు.మరోవైపు చింతలాయపల్లె గ్రామానికి చెందిన విశ్వనాథరెడ్డి నుండి రూ.10వేలు ఇదే తరహా చోరీకి పాల్పడ్డారు.ఈ సైబర్‌క్రైమ్ నేరాల పట్ల జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.గత పదిహేను రోజులక్రితం కొలిమిగుండ్ల ఎస్సీ కాలనీకి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ నుండి నీకు లోన్ మంజూరు చేస్తాం రూ.40వేలు తమ ఖాతాలో జమ చేయాలంటూ బురిడీ కొట్టించారు.దీంతో బాధితురాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వాపోయింది.వరుస ఆన్‌లైన్ మోసాలతో మండల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.మరిన్ని సంఘటనలు జరగకముందే కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఓటర్ల జాబితాలో సవరణకు డాక్యుమెంట్లను ఫైల్ చేయండి

**- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్**



**నంద్యాల, డిసెంబరు 06, ప్రభాతవార్త:** ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఎన్నికల సంఘం సూచించిన ధృవపత్రాల సమర్పించిన తరువాతనే ఓటర్ల జాబితాలో నమోదు చేస్తూ సంబంధిత పత్రాలను ఫైల్ చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని ఆళ్లగడ్డ మండలం తహాశీల్దారు కార్యాలయంలో ఓటర్లజాబితాలో కొత్త నమోదుకు ఫారం-6 తొలగింపులకు ఫారం-7, మార్పులకు ఫారం-8 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ చెక్‌లిస్టు ప్రకారం సంబంధిత డాక్యుమెంట్లను ఫైల్ చేస్తూ ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని బీఎల్‌ఓలను ఆదేశించారు. ఒకే కుటుంబంలో 10మంది ఓటర్లకు మించి ఉన్న కుటుంబాలను జాగ్రత్తగా పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల పనితీరుపై బీఎల్‌ఓలకు రాజకీయ పార్టీల నాయకులకు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎలక్షన్ సిబ్బందిని ఆదేశించారు. మార్గమధ్యంలో బడికి వెళ్లని పిల్లలకు ఆరా తీస్తూ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాశాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. నాగిరెడ్డిపల్లె చెంచుకాలనీని సందర్శించి వారి ఓట్ల వివరాల గురించి ఆరా తీశారు. గిరిజనులు తమకు ఇళ్లు లేవని కలెక్టర్‌కు మొరపెట్టుకోగా అక్కడ నుంచే హౌసింగ్ పీడీతో మాట్లాడి ఇళ్లు మంజూరుకు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఆర్డీఓ, తహాశీల్దారు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌కు గురై వ్యవసాయ కూలీ మృతి

**మిడుతూరు, డిసెంబర్06, ప్రభాతవార్త;** మండలంలోని వీపనగండ్ల గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ కురువ బాలన్న పొలంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పొలంలో పొగాకు కోత చేస్తుండగా ఆ పొగాకును బండిపై వేసే క్రమంలో బండి పైనున్న బాలన్నకు విద్యుత్ తీగలు చేతికి తగిలి షాక్‌కు గురయ్యాడు. బాలన్నకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



## బైరెడ్డి సిద్ధార్ధరెడ్డి పాదయాత్రకు..
# సిద్ధమవుతున్నాడా..!?

- ప్రజల గుండెల్లో పల్లెకు పోదాం..
- సింగిల్ విండో చైర్మన్



**రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట, ఆయన లక్ష్యం అమలుపరిచే దిశలో మొదటి అడుగు రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టిన పకాల్లో పల్లెకి పోదాం అనే కార్యక్రమం ప్రజల గుండెల్లో నిలిచిపోతుందని, తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పే మాటలు వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డి అన్నారు.**

మిడుతూరు మండలంలో పల్లెకు పోదాం అనే కార్యక్రమం పూర్తి అయిన సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ మాట్లాడుతూ ఏదైనా ఒక పని విజయవంతం కావాలంటే అందరూ కలిసికట్టుగా ముందు కెళ్లాలి. అదేవిధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు కలిసి కట్టుగా ముందుకెళ్లడంతో ఈ కార్యక్రమం ప్రజల్లోకి, అదేవిధంగా పథకాల మంజూరు అమలు తీరు వివరించగలిగామన్నారు. అయితే తెలుగుదేశంపార్టీ నాయకులు మాకు ఓట్లు వేయండి అంటూ ఇంటింటికి రాబోతున్నారన్నారు. వారు చెప్పే కల్లిబొల్లి మాటలు నమ్మకండి అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించాలన్న ఉద్దేశ్యంతో ఎక్కడ లేనివిధంగా చేపట్టిన సచివాలయ వ్యవస ్థ రద్దు చేయాలని కుట్రపూరిత ఆలోచన తెలుగుదేశం పార్టీ చేస్తుందని, ఇలాంటివి ఇక ప్రజలు నమ్మరన్నారు. పచ్చ చొక్కా వారికి అభివృద్ధి కనపడడంలేదని, ఎందుకంటే సీఎం జగన్ ప్రజలకు దగ్గరయ్యే కొద్దీ వారిలో రోజురోజుకు ఆందోళన అధికమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఇంటికే పథకాలు అందాలనే ఉద్దేశ్యంతో మధ్య దళారుల వ్యవస్థ లేకుండా ప్రజలకు పథకాలు అందించడంలో సఫలీకృతమయ్యిందన్నారు.

**బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పాదయాత్రకు..**

అదేవిధంగా ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి త్వరలో నందికొట్కూరు నియోజక వర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించే అవకాశాలు ఉన్నాయని, అవసరమైతే పాదయాత్రతో ప్రజలను కలిసే అవకాశాలు ఉన్నాయన్నారు. మిడుతూరు మండల రైతులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఎత్తిపోతల పథకం మంజూరుకు ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి త్వరలో గ్రీన్ సిగ్నల్ తీసుకొని భూమిపూజ చేపట్టి రైతుల కల సాకారం చేస్తాడన్నారు. మండల వైకాపా నాయులు, కార్యకర్తలు ఉత్సాహంతో ముందుకు నడవడం వల్ల పల్లెకు పోదాం కార్యక్రమం ప్రతి గ్రామంలో విజయవంతమయ్యిందని సింగిల్ విండో చైర్మన్ అన్నారు.



# ప్యాపిలిలో దొంగల హల్‌చల్..!

**: మూడు ఇళ్లలో దొంగతనాలు.. బెంబేలెత్తుతున్న ప్రజలు**
**: కొరవడిన పోలీసుల నిఘా.. పోలీసులకు సవాలుగా మారిన చోరీలు**

**ప్యాపిలి డిసెంబరు6,ప్రభాతవార్త:** దొంగతనాలను నివారించాల్సి న పోలీసులకు చోరశిఖామణులు సవాలు విసురుతున్నారు. శాంతిభద్రతలతో పాటు ప్రజల మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణ కల్పించాల్సి న రక్షణశాఖలో నిఘా కొరవడింది. రాత్రిళ్ళు గస్తీ తిరగాల్సి న పోలీసులు ముసుగేసి నిద్రపోతున్నారు. పలితంగా దొంగతనాలు జోరుగా సాగుతున్నాయి. మండల కేంద్రమైన ప్యాపిలిలో బుధవారం మూడు గృహాలలో జరిగిన దొంగతనాలు సంచలనంగా మారాయి. పట్టణంలోని బిసి కాలనీలో దొంగలు మూడు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడ్డారు. హీరోషోరూంలో పని చేస్తున్న యబ్రో ప్రసాద్ తమ అన్న ఇంటిలో నోములకు వెళ్ళిన సమయంలో ఇంటికి వేసిన తాళాన్ని పగులకొట్టి బీరువాను తీసి చందన బ్రదర్స్‌లో కొనుగోలు చేసిన రెండు తులాల నాణేం, ఒక జత కమ్మలు, ట్రంకు పెట్టెలోని పట్టుచీరలు, దేవుని గదిలో ఉన్న హుండిని పగులకొట్టి డబ్బులను తీసుకుని వెళ్ళినట్లు స్థానికులు తెలిపారు. ప్యాపిలి ఎస్సై రాజ్‌కుమార్ ఇంటి పక్కన ఉన ్న ఇంటిలో దొంగతనం జరగడం కొసమెరుపు. అదే విధంగా జింకల లక్ష్మిరంగమ్మ ఇంటిలో ఇరవై తులాల వెండి పట్టీలు, పదివేల రూపాయలు, తాళిబోట్టు, మాటిలు, కలవర్లు దొంగలు తీసుకుని వెళ్ళారు. అక్కదేవతల దర్శనం కోసం కడపకు వెళ్లిన సమయంలో ఇంటి తాళాలు పగులకోట్టి బీరువాను తెరచి దొంగతనం చేశారని పేర్కొన్నారు. జెర్రికోండ ఇంటిలో మాత్రం ఏమి పోలేదని గుర్తించారు. దొంగతనాలు జరిగిన ఇళ్ల యజమానులు స్థానిక పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేశారు. చోరీలు జరిగిన ఇళ్లకు పోలీసులు వెళ్ళి విచారిస్తున్నారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఏది ఏమైనప్పటికి ఒకే ప్రాంతంలోని మూడు ఇళ్లలో దొంగతనాలు జరగడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీసుల నిఘా కొరవడటం వల్లనే చోరీలు జరిగాయని చెపుతున్నారు. ఇప్పటికైన పోలీసులు నిద్రమత్తు వదిలి నిఘాను పెంచి దొంగతనాలను నివారించాలని ప్రజలు కోరారు.



## పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ; ఎమ్మెల్యే

**- అర్హులైన వారికే భూ పట్టాలు పంపిణీ**

**కౌతాళంరూరల్, డిసెంబర్06, ప్రభాతవార్త;** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం కౌతాళంలో ఎమ్మెల్యే బైకు ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బైకు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిచారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేదలకు భూ పట్టాలు పంపిణ చేశారు. సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్న ప్రభుత్వం తమదేనన్నారు. అర్హులైన పేదలకు భూ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతిపక్ష పార్టీల కల్లిబుల్లి మాటలను నమ్మవద్దన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేపట్టనన్ని సంక్షేమ పథకాలను పేదలకు ఇంటి వద్దకు చేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల నాయకులు ప్రహ్లాద ఆచారి, ఎంపీపీ అమరేశప్ప, కో-ఆప్షన్ మెంబర్ మాబు సాబ్, సర్పంచ్ పాల్‌దినకర్, బాపురం గురునాథరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కృష్ణంరాజు, ఉప సర్పంచ్ తిక్కయ్య, వీరసేనారెడ్డి, వీరభద్రరెడ్డి, గోపాల్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ చౌదరిబసవరాజు, సమాద్, మాజీ సర్పంచ్ అవతారం, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





### గడప గడపతో సమస్యల పరిష్కారం
**- ఎమ్మెల్యే సతీమణి**

మండలకేంద్రమైన కౌతాళంలోని సచివాలయం-1 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సతీమణి జయమ్మ పాల్గొన్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ప్రజల సమస్యలను పూర్తిస్తాయిలో పరిష్కరించేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నాడన్నారు. గ్రామాల అభివృద్ధి వైసీపీ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమయ్యింద న్నారు. ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే ఉంటారని, నేరుగా సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి, సర్పంచ్ పాల్ దినకర్, మాజీ సర్పంచ్ అవతారం, సమద్, ఈడిగ శివకుమార్‌గౌడ్, ఉప సర్పంచ్ తిక్కయ్య, చైర్మన్ వడ్డే రాము,వార్డుమెంబర్ మహేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియా.. దందా...!?

- ఆత్మకూరు నడిబొడ్డున డంపు పెట్టి జోరుగా విక్రయాలు
- ప్రభుత్వ ఇసుక డంపు సాకుతో ఎద్దేచగా వ్యాపారం



**వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతి లబ్దదారునికి సొంతింటి కళ నేరవేర్చే విదంగా జగనన్న కాలనీలను శరవేగంగా నిర్మాణం పనులు చేపట్టి పేదోడికి సొంతింటికళను నిజం చేయాలనే ప్రభుత్వ ఆశయం నీరుకారిపోతుందని చెప్పవచ్చు. అధికారులు ఉన్న ఇసుక మాఫియా దందాను అడ్డుకోవడం లేదు. ప్రశ్నించే అధికారులకు ముడుపులు ఇస్తున్నామని బహిరంగగానే చెబుతున్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో సోషల్ మీడియా ముసుగులో జరుగుతున్న ఇసుక మాఫియా దందాపై ప్రత్యేక కథనం..**

**ఆత్మకూరు డిసెంబర్5,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదప్రజలకు సరైన సమయంలో ఇసుకను పంపిణి చేసే విదంగా ప్రభుత్వం ద్వార డంపును ఏర్పాటు చేశారు. ఈ డంపు ద్వారా ప్రభుత్వ భవన నిర్మాణాలకు, జగనన్నకాలనీలకు ఇసుక అందించే విదంగా పరిపాలన కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ డంపు ముసుగులో ప్రవేట్ ఇసుక డంపులకు విచ్చలవిడిగా తరలిస్తున్నారు. ఇదంతా కేవలం సోషల్ మీడియా ప్రతినిధి కనుసైగలో మీ మాఫియా జోరుగా కొనసాగుతుంది. పట్టణంలో దాదాపుగా 33కు పైగా అనుమతులు లేని ఇసుక మాఫియా డంపులను ఏర్పాటు చేసుకోని ఎక్కడ పడితే అక్కడా ఇసుక దోపిడి చేస్తూ పేద ప్రజల నుంచి జోబులు ఖాళీ చేస్తున్నారు. అనుమతులు లేని ఇసుక డంపులపై చర్యలు తీసుకోవాల్సి న అదికారులు కనుచూపుమేర కనిపించడం లేదు. ఇదంతా కేవలం అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు టెండరు రూపంలో శ్రీశైలం నియోజకవర్గంలో ప్రభుత్వ డంపును దక్కించుకున్నారు. తిరిగి ఇదే డంపును ప్రజాప్రతినిధికి ముఖ్యంగా పనిచేసే ఓ అధికారి కనుసైగలో ఈ డంపు కొనసాగుతుంది. అయితే సోషల్ మీడియా ప్రతినిధిగా చలమణి అవుతూ ఈయనకు ప్రతి నెలకు వేలలో జీతం ఇస్తూ మాఫియా దందాను కొనసాగిస్తున్నారు. జగనన్న కాలనీలో నిజమైన పేదవారికి సరైన సమయంలో ఇసుక అందక ప్రవేట్ డంపుల దగ్గరకు వెళ్లి వేలకు వేల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారు. ఒక వైపు ప్రభుత్వ ఆశయానికి అధికారులు మరో వైపు సోషల్ మీడియా ముసుగులో కొందరు అక్రమార్కులు ఇసుక మాఫియా దందాను కొనసాగిస్తున్నట్లు ప్రజల నుంచి విమర్శలు వెలువడుతున్నాయి. జగనన్న కాలనీలో గృహాలు నిర్మించుకుంటున్న ప్రతి లబ్ధిదారునికి 5 టన్నుల ఇసుకను ఉచితంగా అందించాల్సి ఉంటుంది. సరైన సమయంలో ఇసుక రాలేదని సాకులు చెప్పి 3 నుంచి 4 టన్నులు ఇసుక అందించి చేతులు దులుపుకుంటూ మిగతా టన్ను ఇసుకను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ పేద ప్రజలను మోసం చేస్తూ లక్షల రూపాయాలతో ఇసుక మాఫియా దందాను ఎద్దేచ్చగా కొనసాగిస్తున్నారు. సోషల్ మీడియా ప్రతినిధిగా ఉండి ఇసుక మాఫియాలో దండుకుంటున్న ప్రతినిదిపై వేటు పడుతుందా లేక అధికారపార్టీ ప్రజాప్రతినిధి అండదండలతో ఇలాగే ఇసుక దోపిడి దందాను కొనసాగిస్తారో వేచి చూద్దాం.

**ఈ విషయంపై ఆత్మకూరు ఎస్ఐ క్రిష్ణమూర్తిని వివరణ కోరగా...**

ఆత్మకూరు పట్టణంలో ఓవర్ లోడుతో ఇసుక తరలిస్తున్న వాహానంను సీజ్ చేయడం జరిగిందన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా చీకటి వ్యాపారం చేస్తున్న ఇసుక మాఫియా దందాపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలియజేశారు. త్వరలోనే అనుమతులు లేని ఇసుక డంప్‌లపై దాడులు చేసే విదంగా పోలీసుశాఖ పనిచేస్తుందని ప్రభాతవార్తతో మంగళవారం తెలియజేశారు.



# ప్రజల సంక్షేమమే జగనన్న ధ్యేయం; వెల్లాల మధుసూదనశర్మ

- 23వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం




**ఆదోనిటౌన్, డిసెంబర్06, ప్రభాతవార్త;** పజల సంక్షేమమే జగనన్న ధ్యేయమని, వాడవాడలా అభివృద్ధి జగనన్నతోనే సాధ్య పడిందని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంతమ్మ, జేసీఎస్ టౌన్ కన్వీనర్ వెల్లాల మధుసూదనశర్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ మజర్‌అహ్మద్‌లు పేర్కొన్ననరు. ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని 23వ వార్డు ఇన్‌చార్జి మాధవరెడ్డి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంతమ్మ, జేసీఎస్ టౌన్ కన్వీనర్ వెల్లాల మధుసూదనశర్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ మజర్‌అహ్మద్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద, బడుగు, బలహీనవర్గాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అమ్మ ఒడి, వసతి దీవెన, పొదుపు మహిళలకు రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా, జగనన్న ఆసరా, జగనన్న గోరుముద్ద, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడంలో సీఎం సఫలీకృతుడయ్యాడని చెప్పారు. మరొకసారి జగన్‌మోహన్‌రెడ్డికి అవకాశం ఇచ్చి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు వీరభద్రారెడ్డి, వెంకప్ప, రఘు, మస్తాన్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు



**ఆదోనిలీగల్, డిసెంబర్06, ప్రభాతవార్త;** రాయలసీమ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్ ఈనెల 4వ తేదీన కర్నూలు రాయలసీమ విశ్వవిద్యాలయంలో జరిగింది. ఇందులో ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వరుసగా మూడేళ్లుగా ఫుట్‌బాల్, సెపకతక్రా, కబడ్డీ పోటీల్లో విజయం సాధించినట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎర్రిస్వామి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల యాజమాన్యం క్రీడాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ విట్టా సతీష్, కరస్పాండెంట్ దైవాదీనంరెడ్డి, ప్రిన్సిపల్ మురళీమోహన్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, పీడీ కంబిరెడ్డి, అధ్యాపకులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. తమ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు.

# బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి



**గడివేముల, డిసెంబర్06, ప్రభాతవార్త;** బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని ఎంఈఓ మేరీ సునీత అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన గ్రామంలో పర్యటించారు. పిల్లల తల్లిదండ్రులకు, అధికారులకు అవగాహన కల్పించారు. 5 నుంచి 18 సంవత్సరాల్లపు పిల్లలందరూ పాఠశాలల్లో నమోదు అవ్వాలని, ఎవరు కూడా బడి బయట ఉండరాదన్నారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలను కూలీకి పంపకూడదని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు ముఖ్యంగా అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయరాదన్నారు. అనంతరం జిలకలగూడూరు సచివాలయంలో వలంటీర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు హజరత్ ఎహసేన్, మండల అబ్జర్వర్‌గా నియమించారు. మండలంలోని అందరూ వలంటీర్లతో సమావేశమై విద్యార్థులందరూ పాఠశాలల్లో నమోదు అయ్యేలా చూడాలన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపుతామన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. వీరితో పాటు మండల అధిఆరులు, మండల అభివృద్ధి అధికారి శివమల్లేశ్వరప్ప, పెసరవాయి కరిమద్దుల, తహసీల్దార్ శ్రీనివాసులు, గడివేముల-1, 2, ఈఓపీఆర్డీ అబ్దుల్‌కాలిక్, మంచాలకట్ట, గని, ఒండుట్ల, ఎంఈఓ-1 మేరీసునీత, బిలకలగూడూరు, బూజునూరు, కొర్రపోలూరు, ఎంఈఓ-2 విమల, వసుంధరదేవి, చిందుకూరు, గడిగరేవుల, కొరటమద్ది, దుర్వేసి సచివాలయాల పరిధిలోని అన్ని గ్రామాల్లో పరిశీలిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లను పాఠశాలలకు పంపాలన్నారు.

# దేశం గర్వించదగ్గ వ్యక్తి డా.బి.ఆర్.అంబేడ్కర్



**కౌతాళంరూరల్, డిసెంబర్06, ప్రభాతవార్త;** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ దేశం గర్వించదగ్గ వ్యక్తి అని, ఆయన సేవలు మరువలేనివని సంఘం పెద్దలు నరస్ప, ఎంపీటీసీ జైపాల్, ఆర్డీటీ మెంబర్ తలారి రమేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని బాపురం గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ భారతావనికి అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం స్ఫూర్తి దాయకమన్నారు. భారత తొలి న్యాయశాఖ మంత్రిగా సేవలందించారన్నారు. ఆయన సేవలు మరువలేనివని, యావత్ భారతదేశానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు హుసేన్‌బాషా, హనుమయ్య, జలాలి, యేసప్ప, మౌలాలి, తిమోతి, కాంతప్ప, మీసేవా నాగరాజు, పెద్దబాబు, కాలే వీరేష్, ఎస్సీకాలనీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కారించాలి



**కొత్తపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కారించాలని కోరుతు డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్,అంబేద్కర్ 67వ వర్ధంతి విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళీలు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ఎన్ని సార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు వెళుతున్నట్లుగా అంగన్వాడీ కార్యకర్తల సంఘం నాయకులు హారిత తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగమణి, మల్లేశ్వరీ, అంకమ్మ, సునీత, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంతి ఉద్యోగి మృతికి పలువురు సంతాపం



**అవుకు, డిసెంబర్6, ప్రభాతవార్త:** అవుకు పట్టణానికి చెందిన డీసీసీ బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగి గత నెల 28వ తేదిన అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకుని విధుల్లో ఉన్న సమయంలో తనతోపాటు పనిచేసిన ఉద్యోగులు, పలువురు నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు డిస్ట్రిక్ కోఆపరేటివ్ బ్యాంకులో పనిచేస్తున్న మొట్ట చంద్రశేఖర్ నాయుడు(60) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడని తెలిపారు. మృతుడికి నలుగురు సంతానమని వారు తెలియజేశారు.

# భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్

**ఆత్మకూరు డిసెంబర్6, ప్రభాతవార్త:** పేద బడుగు బలహీన వర్గాల కోసం, తమ హక్కుల కోసం తన జీవితాన్ని ప్రజల కోసం ఆహర్నిశలు కృషి చేసిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని మున్సిపల్ కో ఆప్షన్ నెంబరు ఎంఎ రషీదు పేర్కొన్నారు. బుదవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించడం జరిగింది. అదేవిదంగా పట్టణంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న గ్రహిత, తొలి న్యాయశాఖ మంత్రిగా అనేక సేవలు చేశారన్నారు. సమాజ హితం కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అలసట లేకుండా కష్టపడి జ్ఞానాన్ని సంపాదించి, క్రమ శిక్షణతో మెలిగి తన జీవిత రహస్యాలలో, జ్ఞానం తప్ప మరో మార్గం లేదని చెప్పిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# పెరటి కోళ్ల పెంపకం పై శిక్షణ కార్యక్రమం

**బనగానపల్లె, డిసెంబర్6, ప్రభాతవార్త:** పట్టణ శివార్లలోని యాగంటిపల్లె కృషివిజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన నార్మ్ హైదరాబాద్ వారి సహకారంతో హరిజన ఉపప్రణాళికలో భాగంగా పెరటి కోళ్ల పెంపకం పై మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శాస్త్రవేత్త ధనలక్ష్మి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా నార్మ్ ప్రిన్సిపాల్, శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ, ధనలక్ష్మి మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం పై మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పెరటి కోళ్ల పెంపకం నందు అమలుపరిచి అధిక ఆదాయాన్ని పొందాలని ఆయన సూచించారు. 76శాతం హరిజనులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారని వారికి సరైన జీవనోపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం ఈ శిక్షణ ద్వారా కోళ్లు వాటి దాణా కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నారని వారు తెలిపారు. తద్వారా నికర ఆదాయాని న పెంపొందించుకోవాలని అలాగే పౌష్టికాహారాన్ని కుటుంబానికి అందించుకోవచ్చని తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో పెరటి కోళ్ల పెంపకం వాటి యజమాన్య పద్దతుల పై పశుపోషణ శాస్త్రవేత్త కృష్ణమూర్తి తెలిపారు. కోళ్లల్లో వచ్చే వ్యాధులు వాటి నివారణ పై పశువైద్యాధికారి బ్రహ్మానందరెడ్డి అవగాహన కల్పించారు. అనంతరం వారికి సర్టిఫికెట్లు మరియు పండ్ల మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమంతరాయ ఛారిటబుల్ సొసైటీ పరిపాలన అధికారి సురేష్‌కుమార్, శాస్త్రవేత్తలు రమణయ్య, సుధాకర్, ఆదినారాయణ, రవి గౌడ్ మరియు నందికొట్కూరు డివిజన్‌లో ఈపనగండ్ల, దేవనూరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

**పత్తికొండ, డిసెంబర్6, ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యను బోధించడమే కాకుండా అంతోఇంతో సహాయం అందించడమే విశేషమని ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ అన్నారు. బుధవారం పత్తికొండ నియోజకవర్గ పరిధిలోని రామలింగయ్యపల్లె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్‌ను పంపిణీ చేశారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు నాగేటి ప్రసాద్ తన సొంత నిధులతో కొనుగోలుచేసి పేద, మధ్య తరగతి విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేశారు. పదవ తరగతిలో బాగా చదువుకుని ఉత్తీర్ణులు కావాలని పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం ఆయన అలవాటన్నారు. గతంలో కూడా ఉపాధ్యాయుడు ప్రసాద్ ఎక్కడ పనిచేసిన అక్కడి విద్యార్థుల అభివృద్ధి కోపం పనిచేయడం ఆయన లక్షణమని తెలిపారు. ప్రసాద్ మాట్లాడుతూ నా జీవితంలో ఎన్నో కష్టాలు పడి నేను ఎదుర్కొన్న కష్టాలు పేద విద్యార్థులు ఎదుర్కొకూడదని పేద విద్యార్థుల కోసం ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా శ్రద్దతో చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందు ఏజెన్సీ సంస్థ మధుబాబు, పందికోన వెంకటేష్, పెరవలప్ప, హేమలత, భాస్కర్, నాయక్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**ఉయ్యాలవాడ, డిసెంబర్6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోడెమ్మనూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లె ఓబయ్య ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ భీమ్‌రావ్‌జీ అంబేద్కర్ ఏప్రిల్ 14,1891న మధ్యప్రదేశ్‌లో మోవ్‌లో మహర్ కుటుంబంలో జన్మించారన్నారు. ఇది భారతదేశంలో అత్యల్ప కులాల్లో ఒకటిగా పరిగణించబడుతుందన్నారు. అంబేద్కర్ బాల్యం నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారన్నారు. తన కులానికి ఏకైక సభ్యుడు అయినప్పటికి అతను మరియు అతని దళిత స్నేహితులను తరగతి గదిలో ఇతర విద్యార్థులతో కలిసి కూర్చోనివ్వకుండా మరియు పాఠశాలలో మట్టికుండలోని నీటిని తాగడానికి అనుమతించనందున అతను అగ్రవర్ణ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది నుండి అణచివేతను ఎదుర్కొన్నారన్నారు. అయినప్పటికి అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయంలో పోస్టుగ్రాడ్యుయేట్ విద్యను అభ్యసించడానికి పట్టుదలత అడ్డంకులు దాటుకుని తాను అనుకున్న స్థానానికి చేరుకున్నారన్నారు. అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి జీవితంలో పైకి రావాలని ఓబయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఓబులేసు, అంగన్‌వాడీ కార్యకర్త నాగరత్నం, వసుంధర, కృష్ణయ్య, దస్తగిరి, మీసేవ మౌలాలి, రామచంద్రుడు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శప్రాయుడు

**బేతంచెర్ల, డిసెంబర్6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, విధులు ప్రపంచ మానవళికి ఆదర్శనీయమైనవని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, ఎస్ఐ శివశంకర్‌నాయక్‌లు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక శేషారెడ్డి వైద్యశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలను రూపుమాపి సమానత్వాన్ని సాధించేందుకు అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, విధులు నేటికి ఆదర్శనీయమైనవని వారన్నారు. అలాగే టీడీపీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించడంతోనే ప్రాణాలను కాపాడుకోవచ్చు - డోన్ ఎంవీఐ క్రాంతికుమార్

**బేతంచెర్ల, డిసెంబర్6, ప్రభాతవార్త:** వాహనాలను నడిపేటప్పుడు నిబంధనలు పాటించడంతో చోదకుల ప్రాణాలతోపాటు ఎదుటి వారి ప్రాణాలను కాపాడుకోవచ్చునని డోన్ ఎంవీఐ క్రాంతికుమార్, ఎస్ఐ శివశంకర్ నాయక్‌లు అన్నారు. బుధవారం జీవీఆర్ఎస్వీఆర్ కళ్యాణమండపంలో లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర ంలో రోడ్డు భద్రత పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాహన చోదకులు తప్పనిసరి పాటించాల్సిన నిబంధనలకు సంబంధించి బోర్డులను ఎంవీఐ వివరించారు. అలాగే కొని న బోర్డులు రోడ్ల పై ఉండే వంతెనలు, మలుపులు వంటివి సూచిస్తాయని అలాగే అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వైద్యచికిత్సల సమాచారం, హోటళ్ల సమాచారం బోర్డుల పై గుర్తుల రూపంలో ఉంటాయని వాటిని అవసరాలకు తగ్గట్లుగా వాహన చోదకులు గుర్తించుకోవచ ్చనన్నారు. అయితే తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనల్లో గుర్తులతో కూడిన బోర్డులను ఏర్పాటుచేసిన ప్రాంతాల్లో వాహనచోదకులు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటి పట్ల ప్రతిఒక్కరు అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. అలాగే ఎదుటి వారి ప్రాణాలను కూడా మనుసులో పెట్టుకుని వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరగవని ఆయన అన్నారు. అలాగే ఎస్ఐ శివశంకర్ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా తగిన వేగంతో వాహనాలను నడపడం వాహన చోదకులతోపాటు ఎదుటివారికి శ్రేయస్కారమని ఆయన అన్నారు. ప్రతిఒక్క వాహన చోదకుడు తప్పనిసరిగా నిబంధనలుపాటించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గౌరు ఉసేన్‌రెడ్డి, లారీ ఓనర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# డా.బిఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**ఆళ్లగడ్డ, డిసెంబరు 6, ప్రభాతవార్తః** భారత రత్న డా.బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జనసేన పార్టీ నాయకులు ఇరిగెల సూర్యనారాయణరెడ్డి, ఇరిగెల విశ్వనాథ్‌రెడ్డి, ఇరిగెల ప్రతాప్‌రెడ్డి, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధులు రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీనవర్గాల వికాసానికి పాటుపడిన గొప్పవ్యక్తి భారతరత్న బడుగు బలహీనవర్గాల అశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ డా.బిఆర్ అంబేద్కర్ లాంటి మహనీయుల బాటలో నడుస్తున్నారని నేటి యువత జనసేన కార్యకర్తలు వారి పోరాటస్ఫూర్తిని తీసుకొని రాజ్యాంగ పరిరక్షణ దిశగా పనిచేయలన్నారు. 2024లో జనసేన టిడిపి ఉమ్మడి ప్ర భుత్వం రాబోతుందని వారు జోష్యం చెప్పారు. ఈకార్య క్రమంలో జనసేన నాయకులు నరేంద్రయాదవ్, రత్నమయ్య, గౌస్, బాషా, తేజ, మహబూబ్‌బాష, జ్ఞానసుందరం, రమణ, చంద్రబాబు, షరీఫ్, రాంపుల్లయ్య, రంగస్వామి పాల్గొన్నారు.

# ధీనజన బాంధవుడు డా.బిఆర్ అంబేద్కర్

**ఆళ్లగడ్డ, డిసెంబరు 6, ప్రభాతవార్తః** దేశంలో తర తరాలుగా అణిచివేతకు గురవుతున్న వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధీనజన బాంధవుడు డా.బిఆర్ అంబేద్కర్ అని మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు డి ప్రసాద్, తాలూక అధ్యక్షులు కుందవరం మునయ్య, రాష్ట్ర నాయకులు నేరళ్ళ కళ్యాణ్, సాత్రి రాజు, నేగల జాన్, చింతల శేఖర్‌లు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని నాలుగు రోడ్ల సెంటర్‌లో ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి 67వ వర్థంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర ్బంగ వారు మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం కొన్ని కులాలకు, కొని న వర్గాలకు చెందిన వాడుగా ప్రచారం జరుగుతుందని నిజానికి అంబేద్కర్ అందరివాడు అన్నారు. ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ ఆయన రూపొందించిన రాజ్యాగం ద్వారానే అందరికి మేలు జరుగుతుందన్నారు. దేశంలోని బడుగు, బలహీనవర్గాలు అట్టడుగు వర్గాలకు చేసిన సేవలను గుర్తిచేసుకుంటు ఆయన అడుగుజాడల్లో నడవాలని వారు కోరారు.

# అయ్యా కలెక్టరు గారూ ఇళ్లు మంజూరు చేయండి కలెక్టరుకు గిరిజన మహిళల మొర

స్పందించి వెంటనే మంజూరు



**నంద్యాల, డిశంబరు 6, ప్రభాతవార్తప్రతినిధి :** మాతాం డకు ఎంతో మంది నాయకుల వస్తున్నారు. పోతున్నారు కాని మా కష్టాలు చూడానికి ఒంత వరకు ఏ కలెక్టరు రాలేదని మీరోచ్చారు. అందుకు మా జన్మ దన్యము అయింది మాకు ఇళ్లు లేవులేని మహిళు కలెక్టరు మొపెట్టుకోగా అయన వెంటనే స్పందించిన వైనము బుదవారము నాగిరెడ్డిపల్లె తాండలో చోటు చేసుకుంది. పూర్తి వివరాలోకి వెళ్లితే అళ్లగడ్డ తహశీలుదారు కార్యాలయంలో ఒటర్ల దరఖాస్తుల పర్యవేక్షణ కార్యక్రమానికి కలెక్టరు మనజీరజిలానీ హాజరు కావడము జరిగింది. అనంతరము అయన అదే మండలంలో ఉన్న నాగిరెడ్డిపల్లె గిరిజన తాండకు వెళ్లారు. అక్కడ మహిళలో అయన మమేకమై వారి సమస్యలను వివటు ముందుకు సాగారు. అక్కడ కొందరు మహిళులు కలెక్టరు సమస్యల మాలను అందించారు. ఇంత వరము మా చెంచు కాలనీకి ఏ కలెక్టరు రాలేదు. కాని మీరు వచ్చారు మాకు చాలా అనందము ఉందని సంతోషమును వ్యక్తం చేస్తునే మాకు ఇల్లు లేవని వాటిని ప్రసాదించాలని మొరపెట్టుకున్నారు. దీనికి స్పందించిన కలెక్టరు వెంటనే అక్కడి నుండే హౌసింగ్ ప్రాజెక్టుడైరెక్టరుకు పోన్ చేసి మాట్లాడి వారికి వెంటనే ఇళ్లు మంజూరు చర్యలు తీసుకోవాలని అదేశించారు. అలాగే ఓటర్ల జాబితా ప్రకారము అన్‌లైన్‌లో ఓటర్ల వివరాలనుపరిశీలిస్తూ బియల్‌ఓలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బియల్‌ఓలు రిజిష్టర్లు తప్పక నిర్వహిస్తూ ప్రతి అంశాన్ని రికార్డుల్లో నమోదు చేయాలని కలెక్టరు అదేశించారు. అనంతరము పడకండ్ల గ్రామాంలో గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేపై పరిశీలిస్తూ బడిఈడు పిల్లలు ఎవరైనా బడి బయట ఉంటే పాఠశాల్లో చేర్పించాలని కలెక్టరు అదేశించారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీలు వినతి పత్రం

**నందికొట్కూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** ఈ నెల 8వ తేదీ నుండి అంగన్వాడీ కార్మికుల నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని, రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఏఐటియూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీలు డా.బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి పురస్కారించుకొని నివాళీలు అర్పించి అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా అధ్యక్షులు వి.రఘురాంమూర్తి, రాష్ట్ర కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతు రాష్ట్రంలోని అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ మూడు యూనియన్లు కలిసి 8నుండి సమ్మెలోకి వెళ్తున్నాయని వారు తెలిపారు. గత 48ఏళ్ళ నుండి స్త్రీ శిశు సంక్షేమ శాఖలో సేవలు అంధిస్తున్నారని, పాలకులు వెట్టి చాకిరి చేయించుకుంటు ఏపిలో కూవలం రూ.11,500లు హెల్పర్స్‌కు రూ.7వేలు, మిని వర్కర్లకు రూ.7వేలు మాత్రం ఇస్తూ ఉద్యోగ భద్రతకు ఎలాంటి చర్యలు లేవన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరవధిక సమ్మె చేపట్టినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాణి, ప్రియదర్శిని, సరోజ, కాత్యాయిని తదితరులు పాల్గొన్నారు.

# డా.బిఆర్.అంబేద్కర్‌కు నివాళీలు అర్పించిన టిడిపి నాయకులు

**నందికొట్కూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాబి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సంధర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ఎస్సీసెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గిత్తా జయసూర్య, న్యాయవాది నాగముని మాట్లాడుతు డా.బి.ఆర్.అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అంటరానితనం వివక్షతను తన చిన్నతనంలోనే అనుభవించి దానిని రూపుమాపేందుకు అందరికి సమాన హక్కులు, రిజర్వేషన్లు కలిపించిన మహనీయుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి ముర్తుజావలి, పట్టణ టిడిపి నాయకులు జమీల్, షకీల్ అహ్మద్, మల్లికార్జునరెడ్డి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, మాభాషా, కళాకర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు రూ.15వేల విలువచేసే పర్నీచర్‌ను అందజేసిన ఉపాధ్యాయుడు అభినందనీయుడు

**పగిద్యాల, డిశంబరు 6, ప్రభాతవార్త :** స్థానిక జెడ్పీపాఠశాలలో పనిచేస్తున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు వెంకటరమణరావు పాఠశాలకు రూ.15000లు విలువచేసే 6టేబుళ్లు ఒక లాంగ్ బెంచ్‌విరాళంగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మధుసూధనరావు మాట్లాడుతూ పాఠశాలకు భౌతికశాస్త్ర ఉధ్యాయుడు రమణారావురూ.15000లు విలువచేసే పర్నీచర్‌ను అందజేయడం అభినందనీయమనీ అన్నారు. హెచ్ఎం ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయోతర సిబ్బంది, విద్యార్థులు ఉపాధ్యాయుడు రమణారావు ను దుశ్శాలువాకప్పి పూలమాలలువేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రషీద్‌మియ్యా, పిడి.కృష్ణ, జహంగీర్, సుధర్శన్‌రెడ్డి, సిఆర్‌పి మధునాయుడు, క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరాశ్రయుల వసతి గృహాన్ని పరిశీలించిన ఐసిడిఎస్ ప్రాజెక్టు అఫీసర్ లీలావతి

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 6, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణం నందమూరినగర్‌లోని స్టార్ సొసైటి అధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహాన్ని మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు అఫీసర్ లీలావతి పరిశీలించారు. ఆమె వెంట సూపర్‌వైజర్ విజయ ఉన్నారు. ఈసందర్భంగా విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ పిల్లలు సత్‌ప్రవర్తనతో మెలగాలని అదేవిధంగా స్నేహభావంతో మెలిగి ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠాలు గ్రహించాలన్నారు. అదేవిధంగా అలాగే రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడారు. ఈయొక్క స్టార్ సొసైటి జిల్లాలోనే బాగ పనిచేయుచున్నదని అభినందించారు. విద్యార్థులతో కేక్ కట్‌చేయించి వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. ఈకార్యక్రమంలో స్టార్ సొసైటి నిర్వాహకులు జి సుబ్బరాయుడు, లక్ష్మీదేవి, ఎన్ఐపి రాజు, ఓ సంపత్‌కుమార్, నాగలక్ష్మి పాల్గొన్నారు.

# అస్తమించని సూర్యుడు డా.బిఆర్ అంబేద్కర్ నివాళులకు ఘన నివాళి

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 6, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణం నందమూరినగర్‌లోని స్టార్ సొసైటి అధ్వర్యంలో డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర ్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా స్టార్ సొసైటి కార్యదర్శి గడ్డం సుబ్బరాయుడు మాట్లాడుతూ నవభారత నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో అగ్రగణ్యులు భారతదేశ పునర్నిర్మణా దృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించిన మేధావి అస్తమించని సూర్యుడు అని కొనియాడారు. బానిసత్వం, అంటరానితనం, అణగారిన వర్గాలకు స్వేచ్ఛా, మానవత్వం కోసం పోరాడిన యోదులు. రాజ్యాంగాన్ని పాలకులు ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో స్టార్ సొసైటి సిబ్బంది నాగలక్ష్మీ, లక్ష్మీదేవి, ఎన్ఐపి రాజు, ఓ సంపత్‌కుమార్, జ్ఞానవరం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి



**కర్నూలు విద్య, డిసెంబరు 6, ప్రభాతవార్తః** భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా పాణ్యం నియోజకవర్గ ఓల్డ్ కల్లూరులో అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్ పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యశాఖ విభాగ కార్యదర్శి తెలుగు గోవిందరాజులు, జనసేన పార్టీ వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిబంధనల పేరుతో నిలువునా.. మోసం చేస్తున్న ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి ) :

వస్తున్నాయని, ఎస్సీ, ఎస్టీలకు 200ల యూనిట్లు దాటితే అధిక బిల్లులతో వేధిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఇటువంటివి ఉండేవికావని టీడీపీ ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాలకు అనుగుణంగా సమన్యాయం చేస్తామని బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అవుకు మండలం క్లస్టర్ ఇన్‌చార్జ్ అరుణ్ కుమార్ నాయక్, తిక్కన్న, యూనిట్ ఇన్‌చార్ జ దంతెల రమణ, తెలుగుయువత అధికార ప్రతినిధి ఎస్.వెంకటరాముడు నాయక్, బూత్ ఇన్‌చార్జ్ పురుకోస శ్రీను, తిరుమల నాయక్, జయశివుడు, నీలి సాయి, సాత్రి రాజు, షేక్షావలి, నీలి విజయ్‌భాస్కర్, బోయ జగన్, ఇస్మాయిల్, అశోక్, ఓబులేసు, సూరి, మహేష్ మరియు జనసేన నాయకులు అజిత్‌రెడ్డి, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, బీసీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 9న విజయవాడలో ధర్నాను జయప్రదం చేయండి



**నందికొట్కూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** ఈ నెల 9వ తేదీన విజయవాడలో డిటియఫ్ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకులు రత్నం ఏసేపు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సియస్ఐ ఉన్నత పాఠశాలలో డిటియఫ్ జిల్లా అధ్యక్షులు కిషోర్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రత్నంఏసేపు మాట్లాడుతు ఉపాధ్యాయుల పట్ల, విద్యారంగ సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, పాఠశాలల కుదింపును ఉపసంహ్మరించుకోవాలని, ఇంగ్లీష్ మీడియంతో పాటు మాతృబాష మాధ్యమాలను కొనసాగించాలని, తక్షణమే మధ్యంతర భృతిని ప్రకటించాలని, విద్యాశాఖ విడుదల చేసిన 117, 84,85 ప్రభుత్వ ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని, వివిథ యాప్‌ల నిర్వహణ కొరకు ప్రత్యేక కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించాలని, సిపిఎస్, జిపిఎస్‌లను వెంటనే రద్దు చేసి ఉద్యోగులందరికి పాత పెన్స్న్ పథకం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం 9న తలపెట్టిన విజయవాడ ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో డిటియఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిరుపతికి రాత్రివేళ బస్సు సర్వీస్ కల్పించండి




**మిడుతూరు, డిసెంబర్06, ప్రభాతవార్త;** నందికొట్కూరు నుంచి మిడుతూరు మీదుగా తిరుపతికి రాత్రి 8 గంటల నుంచి 9 గంటల మధ్య బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే నందికొట్కూరు నుంచి ఉదయం 7 గంటలకు తిరుపతికి బస్సు సర్వీసు నడుస్తుంది. సాయంత్రం వేళ తిరుపతికి వెళ్లే ప్రయాణికులు నంద్యాలకు వెళ్లి ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది. అలాగాకుండా సాయంత్రం వేళ నందికొట్కూరు నుంచి తిరుపతికి బస్సు సర్వీసు నడపాలని ఆర్టీసీ ఉన్నతాధికారులను ప్రజలు కోరుతున్నారు.

## బాలబాలికలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు



**వెలుగోడు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బడి ఈడు పిల్లలను బడిలోనే చదివిద్దాం వారి బంగారు భవిషత్తుకు బాటలు వేద్దామని అలా కాకుండా బాలబాలికలను పనులలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని ఆత్మకూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి.సారామార్గరేటు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని కిరాణం స్టోర్స్, క్లాత్ మర్చెంట్స్, మెకానిక్ షాపులు, చికెన్ సెంటర్లను ఆమె తనిఖీలు చేశారు. 18 ఏళ్లళ లోపు పిల్లలను పనులలో పెట్టుకోకూడదని, నిభంధనలకు విరుద్దంగా పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసులు నమోదు చేసి రూ.50వేలు జరిమానా, రెండు ఏళ్ళు జైలుశిక్ష ఉంటుందని ఆమె తెలిపారు. సిబ్బంది వాదం రాయప్ప పాల్గొన్నారు.

## భారతరాజ్యాంగ ఫిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ - హెచ్ఎం మధుసూధనరావు



**పగిడ్యాల, డిశంబరు 6, ప్రభాతవార్త :** అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను రాజ్యాంగంలో చేర్చి భారత రాజ్యాంగ పితగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వెలుగొందాడనీ జెడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు సూధనరావు అన్నారు. స్థానిక జెడ్పీపాఠశాలలో బుధవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకునిఆయన చిత్రపాటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రపంచంలోని అన్నిరాజ్యాంగాలను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యాయనం చేసి మన దేశ పరిస్థితితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రాశారనీ అన్నారు. అణిచివేయబడిన స్థితినిమార్చడానికి రాజ్యాంగంలో అంబేద్కర్ ప్రత్యేక రిజర్వేషన్లు చేర్చాడనీ హెచ్ఎం మధుసూధనరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రషీద్‌మియ్యా, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ,జహంగీర్, సుధర్శనరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అణగారిన కులాల ఆశాజ్యోతి అంబేద్కర్



**జూపాడుబంగ్లా, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన కులాల ఆశాజ్యోతి అని సిసిలు గాంధీ, నాగన్నలు అన్నారు. స్థానిక జీవన జ్యోతి మండల మహిళా సమాఖ్య భవనంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాన్ని పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చిన్ననాటి నుంచి అణచివేత, అవమానాలకు గురైనా మొక్కవోని ధైర్యంతో ఉన్నత విద్యనభ్యసించి ప్రపంచ మేధావుల్లో ఒకరిగా గుర్తింపు పొందారన్నారు. రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు సమానంగా వుండే విధంగా చట్టాలు రూపొందించడంతో పాటు షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ కల్పించారన్నారు. దాని ఫలితంగా ఎంతోమంది నేడు ఉన్నత స్థానాల్లో వున్నారన్నారు. రాజకీయాల్లో రిజర్వేషన్ కారణంగా ఎంతోమంది రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిసి జయలక్ష్మి, రమేష్. విబికేలు ,తదతరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహన్ని ఏర్పాటు చేయాలి



**ప్యాపిలి డిసెంబరు6(ప్రభాతవార్త):** రోడ్డు వెడల్పు సమయంలో తోలగించిన అంబేద్కర్ విగ్రహన్ని తిరిగి ఏర్పాటు చేయాలని అంబేద్కర్ విగ్రహ కమిటి నాయకులు మద్దిలేటి, ఎమ్మార్పీఎస్ నాయకులు రామచ ంద్రుడు, ఎన్.రంగన్నలు కోరారు. స్థానిక కార్యాలయంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాల క్రితం రాజ్యాంగ నిర్మాణ డాక్టరు బిఆర్.అంబేద్కర్ విగ్రహన్ని బస్టాండు వద్ద ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే రోడ్డు వెడల్పు సమయంలో విగ్రహన్ని తోలగించి పనులు పూర్తి అయిన తరువాత డివైడర్‌పై విగ్రహన్ని ఏర్పాటు చేస్తామని వైకాపా నాయకులు హమీ ఇచ్చారని పేర్కొన్నారు. రోడ్డు వెడల్పు పనులు పూర్తి అయి మూడు నెలలు అయినప్పటికి పోలీసుస్టేషన్‌లో ఉంచిన అంబేద్కర్ విగ్రహన్ని బస్టాండు సర్కిల్‌లో ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. విగ్రహన్ని ఏర్పాటు చేయాలని పలుమార్లు ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి విన్నవించినప్పటికి పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైన అధికారులు స్పందించి అంబేద్కర్ విగ్రహన్ని ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో ప్రజా సంఘాలతో కలిసి అందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్పిటిసి అచ్చన్న, శేఖర్, మేకల తిమ్మయ్య, బచు దేవేంద్ర, ప్రకాష్, సురేష్, చిరంజీవి, బిసి నాయకులు సుంకర నాగరాజు, జోన్నగిరి చిన్నరాముడు, తలారి రంగన్న, ఆలగోలు కౌలుట్ట, ఎస్టీ నాయకులు పరమేష్, నాగన్న, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయమార్గాలకు బాసటగా నిలుద్దాం

### - టీడీపీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నేషపోగు కిరణ్మయి



**కోడుమూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత దళిత బడుగ బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయమార్గాలకు బాసటగా నిలుద్దామని జిల్లా ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నేషపోగు కిరణ్మయి పిలుపునిచ్చారు. బుధవారం 67వ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు కోడుమూరులో ఘనంగా జరిగాయి. కోడుమూరులో జరిగిన ఈ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల నేడు కడజాతిలో ఉన్న అనగారిన జాతులు చట్టసభల్లో రానిస్తున్నారని గుర్తు చేశారు. ఆ మహనీయుడు రాసిన రాజ్యాంగంను దళిత జాతులు ఎన్నటికీ మరవలేమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జయక్రిష్ణ,గౌరీ,తులస్సీ,రాజులు ఉనా ్నరు.

ఎమ్మా ర్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు : స్థానిక ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 67వ అంబేద్కర్ వర్ధంతి వడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమా ్మర్పీఎస్ నాయకులు అంబేద్కర్ అమర్‌రహే అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆం ద్రయ్య,నాగేష్,మానుస్వామి,టీడీపీ నాయకులు పూల శేఖర్,లాయర్ సోమశేఖర్,రాజు,దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

## మైపర్‌లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**కర్నూలు విద్య, డిసెంబరు 6, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మథర్ థెరిసా బిఫార్మసీ కళాశాల యందు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈసందర్భంగా కళాశాల డైరెక్టరు ఆదిమూలపు సతీష్ విద్యార్థులకు బిఆర్ అంబే ద్కర్ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. రాజ్యాంగ నిర్మాతగా, న్యాయకోవిదుడుగా, న్యాయశాఖ మం త్రిగా వివిధ విధాలుగా భారతదేశానికి అలాగే అణగారిన వర్గాల కోసం ఎంతో కృషిచేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినటర్ డా.కాసర్ల సురేష్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి



**పెద్దకడబూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రమైన పెద్దకడబూరులో బుధవారం ఘనంగా నిర్వహించారు.జైభీమ్ ఎంఆర్‌పిఎస్,ఎంఆర్‌పి ఎస్,కాంగ్రెస్,వైసిపి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు సతీష్,యువరాజు జైభీమ్ ఎంఆర్‌పిఎస్ నాయకులు దుబ్బన్న, ఆదాములు మాట్లాడుతూ భారతరత్న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంకోసం ఎన్నో సేవలు చేశారని ఆయన వల్లే బడుగు,బలహీన వర్గాలు చట్టసభల్లో ఉన్నారన్నారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ముక్కరన్న.అర్లప్ప కాంగ్రెస్ నాయకులు నరసింహులు,నాగరాజు ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో వందరోజుల ప్రణాళిక అమలు చేయాలి



**ఆలూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** కస్తూర్బా పాఠశాలలో వందరోజుల ప్రణాళిక అమలు చేయాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ కె.వేణుగోపాల్ అన్నారు. బుధవారం ఆలూరులోని కెజిబివిని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడుతూ కెజిబివిలలో తల్లిదండ్రులు లేని పిల్లలు,బడిబయట ఉన్న పిల్లలు ఆలేగే ఎస్‌సి, ఎస్‌టి,బిసి,మైనార్టీకి రెందిన పేద విద్యార్థులు చదువుతున్నారని వారి అభ్యున్నతికి కృషి చేయాలి ్సన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేశారు.రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారులు వందరోజుల ప్రణాళిక స్టడీ మెటీరియల్ అందజేశారు.మెటీరియల్‌లో ఉన్న అంశాలను విద్యార్థులకు రాబోయే పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధం చేయాలని సూచించారు.కెజిబివి బాలికల పాఠశాలలోని సిబ్బంది విధులకు సమయానికి హాజరు కాకపోవడం,సెలవు రిజిస్టర్‌లో సరిగా మెయింటేన్ చేయకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.ఎవరు కూడా వందరోజుల ప్రణాళికకు సంబంధించిన విషయాన్ని విద్యార్థులకు అవగాహన చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ -పాఠశాల అనేయాప్,శిఫ్ట్‌చాట్ అనే యాప్‌ను ఖచ్చితంగా డౌన్‌లోడ్ చేసుకోవాలని వైఫైకనెక్షన్ ప్రతి తరగతి గదికి అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని ఇంటర్ యాక్టివ్ ప్లాట్ ప్యానెల్ ద్వారా విద్యార్థులకు టోఫెల్ క్లాసులు నిర్వహించాలన్నారు.9వ తరగతి విద్యార్థుల వద్దఉన్న ట్యాబ్‌లు పనిచేయడం లేదని ట్యాబ్‌లు పని చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ది అధికారిణి,సునిత,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘననివాళి



**బనగానపల్లె, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని బీవీ సుబ్బారెడ్డి ఫంక్షన్‌హాల్ నందు బనగానపల్లె బీజేపీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి పూలమాలలువేసి నివాళులర్పించారు.బుధవారం బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేస్తున్న ఏకైక నాయకుడు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అన్నారు.రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి సమాన హక్కులు కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.అలాంటి మహనీయులు అడుగుజాడల్లో నేటి సమాజం నడవాలని తెలిపారు.రాబోయే రోజుల్లో వర్గీకరణ విషయంలో కూడా అంబేద్కర్ గారి నిర్మాణంలో భాగంగా బీజేపీ ప్రభుత్వం తప్పకుండా వర్గీకరణ చేస్తుందని ఆయన అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔనత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణయాదవ్,బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శివరామిరెడ్డి,బీజేపీ నాయకులు కొప్పెట సుధాకర్‌రెడ్డి,నాగార్జున,రామయ్య,రమేష్,మహేష్,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి



**పత్తికొండ, డిసెంబర్6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచం ద్రయ్య, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎన్.కృష్ణయ్యలు డిమాండ్ చేశారు.బుధవారం సాయిబాబా మందిరం ఆవరణంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూహక్కు చట్టం ప్రకారం స్థిరాస్తుల విషయంలో తగాదాలు ఏర్పడితే పరిష్కరించే అధికారులు సివిల్ కోర్టు పరిధి నుంచి తప్పించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి ట్రిబ్యునల్‌కు అప్పగించారన్నారు.ఈ ట్రిబ్యునల్ నిర్ణయాల పై న అప్పీల్ అధికారులు హైకోర్టుకు మాత్రమే ఇచ్చారన్నారు.ప్రస్తుతం అమలులో ఉన్న చట్టంతో సంబంధం లేకుండా సహజ న్యాయసూత్రాల ఆధారంగా తీర్పులను ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ తీర్పులు రెవెన్యూ అధికారులు వివక్షకు అవకాశం ఉంటుందన్నారు.స్థిరాస్తుల హక్కుల విధానం పరిష్కారం న్యాయవ్యవస ్థ పరిధిలో నుంచి తొలగించి రాజకీయ సం బంధాలు ఉండే చేతిలోకి తీసుకువెళ్లే అవకాశం ఉంటుందని న్యాయ నిపుణులతో సంప్రదించకుండా, ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ఏకపక్షంగా తీసుకువచ్చిన ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మైరాముడు,సురేష్,నెట్టేకంటయ్య,మహేష్,రమేష్ బాబు,కాశివిశ్వనాథ్,రంగస్వామి,దామోదరాచారి,బాషా,కబీర్,నరసింహులు,వై.మధుబాబు,మాజీ సర్పంచ్ సోమశేఖర్,మనోహర్ చౌదరి,రంగారెడ్డి,తిరుపాల్ నాయుడు,తిప్పన్న,కడవాల సుధాకర్,ఏఐఎస్ఎఫ్ నాయకులు అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి దిక్సూచి బిఆర్.అంబేద్కర్..



**కోసిగి, డిసెంబరు 6, ప్రభాతవార్త :** ప్రపంచ దేశాలలోనే భారతదేశానికి ఆదర్శవంతమైన ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని అందించిన బిఆర్.అంబేద్కర్ భారత దేశ దిక్సూచిగా నిలచారని ఎంఆర్‌పియస్ తాలుకా కన్వీనర్ చింతకుంట నాగరాజు, కోసిగి మండల కన్వీనర్ సామేల్‌లు అన్నారు..బుధవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 67వ వర్ధంతిని వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రమైన కోసిగిలోని నడిమిపాలెంలోని అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని నినాదించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ప్రకాష్, ఈరన్న, రామకృష్ణ, సీనియర్ నాయకులు చంద్రప్ప, కోడి ఉరుకుండప్ప, వివిధ గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**నంద్యాల, డిసెంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ బడుగుల బలహీనవర్గాల, దళితజాతుల అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రతీక అయిన డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సభ స్థానిక నంద్యాల బొమ్మస త్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి దళిత బహుజనులు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర ్భంగా మాలమహానాడు గౌరవాధ్యక్షులు మేకల లింగస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తున్న ప్రభుత్వాలే మనుగడ సాగిస్తాయన్నది వాస్తవం, నిక్కచ్చితం. బడుగు, బలహీనవర్గాల, దళితజాతుల అభ్యుదయ ఔనత్యం కో సం సామాజిక సమానత్వం కోసం ఆర్థిక ఫలాలు అందరికి దరిచేరాలంటే రాజ్యాధికారం బడుగు బలహీనవర్గాల చేతిలోనే ఒక ఆయుధంగా మలచబడాలని అది వారి అభ్యుదయానికి నాంది ప్రస్తావన పలుకుతుందన్నారు. ఈసువిశాల విశ్వంలో సమాజానికి వన్నెతెచ్చిమేదో సంపత్తి కలిగి తమ జీవితాని ్ని జాతికి అంకితం చేసిన మహోన్నత మూర్తి డా.బిఆర్ అంబేద్కర్ అన్నారు. ముఖ్యంగా మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిఆర్ కుమార్ మాలమహానాడు రాష్ట్ర మహిళా నాయకురాలు గుర్రం లక్ష్మీ, సంతజూటూరు మాజీ సర్పంచ్ బోనాల వేదనాయకం, మాలమహానాడు రాష్ట్ర నాయకులు పేరుమాళ్ళ రాముడు, నాయకులు మేకల వెంకట్, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల దీపం పథకంను సద్వినియోగం చేసుకోండి - గంగాధర్‌రెడ్డి



**ఆత్మకూరు డిసెంబర్6, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి యోజన పథకం క్రింద దేశ వ్యాప్తంగా గ్యాస్ లేని అర్హులైన లబ్దిదారులందరికి ఉజ్వల దీపం పథకాని సద్వినియోగం చేసుకునే విదంగా మహిళలు ముందుకు రావాలని గౌరి శంకర్ గ్యాస్ ఏజెన్సి నిర్వహాకులు గంగాధర్‌రెడ్డి బుదవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా గ్యాస్ కనెక్షన్ తీసుకునే మహిళ లబ్దిదారులు కేంద్రం అమలు చేసే ఉజ్వల గ్యాస్ దీపంను సద్వినియోగం చేసుకునేందుకు ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు అకౌంట్ ధరఖాస్తు పూర్తి చేసి తీసుకోనిరావాలని తెలిపారు. ఒకసారి గ్యాస్ కనెక్షన్‌కు పోన్ నెంబరు లింకు అవుతే గ్యాస్ మళ్లీ మంజూరు కాదని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్యాస్ కనెక్షన్ స్టవ్, సిలిండర్ ఉచితం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 30వ తేది వరకు అర్హులైన మహిళ లబ్దిదారుల నుంచి గ్యాస్ కొత్త కనెక్షన్‌ల కోసం ధరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు దాదాపుగా 600ల ధరఖాస్తులు రాగా అందులో 300ల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మరో 300ల మందికి త్వరలోనే ఇవ్వబోతున్నామని వివరించారు. గౌరి శంకర్ గ్యాస్ ఏజెన్సి పరిధిలో మొత్తం 1000 గ్యాస్ కనెక్షన్‌లు ఉచితంగా ఇచ్చే విదంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకంను అందించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. 14కేజీల గ్యాస్ సిలిండర్‌ను ఉచితంగా అందించి, రెండోవ సారి నుంచి రూ.960లు చెల్లించి గ్యాస్ తీసుకున్న వారికి తమ ఆకౌంట్‌లలో తిరిగి రూ.300లు సబ్సీడి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్సీ,ఎస్టీ లబ్దిదారులు అని ప్రత్యేకించి లేకుండా అందరికి సాధరణంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి మహిళ అర్హులని తెలిపారు. కులదృవీకరణ పత్రం తప్పని సరిగ్గా తీసుకోని రావాలన్నారు. ముఖ్యంగా ఏదైన ప్రమాదం జరిగిన్నపుడు ఇన్సురేన్సు రావాలంటే గ్యాస్ కనెక్షన్ ఉన్న లబ్దిదారులు కంపెనికి సంబందించిన పరికరాలను వినియోగించాలన్నారు. ప్రతి సారి రెగ్యులేటర్, కంపెనీ పైప్పు, గ్యాస్ సిలిండర్ వీటిన్నంటిపై నిఘా ఉంచి చూసుకోవాలన్నారు. ఇంటిని ఖాళీ చేసే సమయంలో మరో అడ్రసు గౌరి శంకర్ ఏజెన్సి కార్యాలయంలో ఇచ్చి వెళ్లే విదంగా లబ్దిదారులు ముందు చొరవ తీసుకోవాలన్నారు. కంపెనీ ఆదేశాల మేరకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చి గ్యాస్ సిలిండర్‌పై పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. అలాంటి సమయంలో ప్రతి లబ్దిదారుడు వచ్చిన సిబ్బందికి తప్పని సరిగ్గా గ్యాస్ వివరాలను వెల్లడించాలన్నారు. నేటి నుంచి ప్రతి ఒక్కరు తంబుతో పాటు పేస్‌వల్ పోటో కూడా తప్పని సరిగ్గా తమ సిబ్బందితో ఉంటేనే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలియజేశారు.

## డా.బిఆర్ అంబేద్కర్ ఆశయాలను పాటిద్దాం



**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలోని డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. డా.బిఆర్ అంబేద్కర్ వర్థంతి సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతరాజ్యాంగ ప్రధాత మనకందరికి స్పూర్తిదాత డా.బిఆర్ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం వల్ల దేశంలో ఎక్కడా ఎలాంటి ఇబ ్బందులు లేకుండా సుభిక్షంగా ఉందడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడిచి దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఎనో ్న అవమానాలు, ఇబ్బందులు కష్టాలను ఎదుర్కొని పేదరికం నుండి వచ్చిన అంబేద్కర్ జీవితం ప్రతిఒక్కరికి స్పూర్తిదాయకం కావాలన్నారు. ఈకార్యక్రమంలో స్టార్ సొసైటి కార్యదర్శి గద్దం సుబ్బరాయుడు, ఎన్ఐపి రాజు, ఓ సంపత్‌కుమార్, లక్ష్మీదేవి, నాగలక్ష్మి, జ్ఞానవరం తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో అధునాతమైన పరికరాలు అందుబాటులో

**కర్నూలు అర్బన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఇన్‌బిల్ట్ మల్టిమోడ్ వెంటిలేటర్, మాన్యువల్ అనస్థీషియా బోయాల్స్ అపరేటర్ వర్క్‌స్టేషన్ శస్త్ర చికిత్స(3బిపిఎల్) అత్యాధునిక మూడు అపరేషన్ పరికరాలను ఓటి విభాగాలలో అత్యాధునిక పరికరాలను (బిపిఎల్ కంపెనీ మిషన్లను) ప్రారంభించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వి.వెంకటరంగారెడ్డి తెలిపారు. శ్వాస నాళాలల ఎంత గాలి మరియు బ్లడ్ ప్రెజర్ కావాలో అటోమేటిగ్గా తీసుకునే సదుపాయం ఈమీషన్‌లో ఉందన్నారు. ఇటువంటి ఎక్విప్‌మెంటు పరికాలు కార్పొరేట్ సెక్టార్స్‌లో కూడ అరుదుగా ఉన్నాయి. ఆసుపత్రిలో ఈ పరికరాల ద్వారా కాంప్లికేటెడ్ సర్జరీస్ అయిన న్యూరో సర్జరీ, పెషెంట్స్‌కు ఇతర సర్జరీ చేసేటప్పుడు అనస్థీషియా చాల సూ్మతుగా ఇవ్వడానికి కూడ దోహపడనున్నట్లు తెలిపారు. ఆసుపత్రికి ఇలాంటి పరికరాలు పొందినందుకు కార్పొరేట్ సెక్టార్‌కు ధీటుగా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శస్త్ర చికత్స చేయడానికి వీలు కల్పించిందుకు పలువురు సర్జన్లు, వైద్యులు హార్షం వ్యక్తం చేశారు. ఆసుప త్రికి అవసరమైన అత్యాధునిక పరికరాలను హెచ్‌డిఓ నిధుల ద్వారా కొనుగోలులో కలెక్టర్ జి సృజన అనుమతులతో మంజూరు చేశారని తెలిపారు. వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా.సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ డా.హరిచరణ్, ఆసుపత్రి డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా.హేమనలిని, హెచ్ఓడిస్ డా.విశాల, డా.కొండారెడ్డి, డా.సుధీర్, ఆర్ఎంఓ డా.వెంకటరమణ, హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన పాల్గొన్నారు.

## బాబ్రీమసీదు కూల్చివేత దోషులను శిక్షించాలి




**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ప్యాసిజం నశించాలి,ప్రజాస్వామ్యం, లౌకికవాదం వర్థిల్లాలని సోషల్ డిమెక్రటిక్ పార్టీ అఫ్ ఇండియా (ఎస్‌డిపిఐ) నిరసన వ్యక్తం చేశారు. బాబ్రీమసీదు దోషులను శిక్షించి మరో ఘటన దేశంలో పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత రాజ్యాంగాన్ని పరిరక్షించే వ్యవస్థలపై ఉందని ఎస్‌డిపిఐ జిల్లా అధ్యక్షులు షేక్ జహీంగీర్ అహమ్మద్ అన్నారు. పార్టీ నగర కమిటీ అధ్వర్యంలో ప్యాసిస్టు వ్యతిరేక దినాన్ని పాటిస్తు స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా, నిరసన వ్యక్తం చేశారు. ధర్నానుద్దేశిస్తు పాల్గొన్న వక్తలైన ఆర్‌టిఐ ఉద్యమకారుడు జయన్న, విరసం బాధ్యుడు పిణకపాణి, ఎస్‌డిపిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ అహమ్మద్, కార్యవర్గ సభ్యులు చాంద్‌బాష, నగర అధ్యక్షుడు అస్పాక్ హుసేన్‌లు మాట్లాడుతూ న్యాయం జరిగేంతవరకు ప్రజాస్వామ్యబద్దంగా, శాంతియుతంగా పోరాటం చేస్తుంటామన్నారు. ఈకార్యక్రమానికి ఎస్‌డిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ మావియా అధ్యక్షత వహించగా నాయకులు వకీల్ అహమ్మద్, ఇంతియాజ్ అహ్మద్, సమీర్ బాషా, జలీల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొ ్నన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడిస్తే ప్రభుత్వాలు మనుగడ సాగిస్తాయి



**నంద్యాల విద్య, డిసెంబరు 06, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాలు ప్రజల అభ్యున్నతికి ప్రతీక అయిన డా.బీఆర్.అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రభుత్వాలు నడిస్తే వాటికి మనుగడ ఉంటుందని లేకుంటే దళిత బహుజన సామాజిక వర్గీయులు ఆప్రభుత్వాన్ని హర్షించరని మాల మహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేకల లింగస్వామి పేర్కొన్నారు. బుధవారం 67వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బొమ్మలసత్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులరహిత సమాజం కోరకు, కుల రక్కసిని కూల్చేంతవరకు తన తుది శ్వాస ఉన్నంతవరకు వీరోచిత పోరాటం చేసిన అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను అనుసరిస్తూ ఆయన అడుగుజాడల్లో నడుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, గుర్రం లక్ష్మి, వేదనాయకం, పెరుమాళ్ల రాముడు, మేకల వెంకట్, రామసుబ్బయ్య, రాజశేఖర్, సునీల్, నరసింహులు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు సంక్షేమ పథకాలు



**ఆస్పరి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** నాలుగు సం.ల కాలంలో నవరత్నాల పథకాలతో ప్రతి గడపకు సంక్షమే పథకాలు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని కార్మికశాఖ మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని ముత్తుకూరు గ్రామ సచివాలయంలో వైనీడ్ ్స ఏపి జగన్ కార్యక్రమం సర్పంచ్ తోయాజాక్షప్ప ఆధ్యక్షతన నిర్వహించారు.ఈ సంక్షేమ పథకాల బోర్డును పంచామతీ కార్యదర్శి దివ్య చదివివినిపించారు.ఈ బోర్డులో ఉన్న సంక్షేమ పథకాల్లో భాగంగా రూ.30.99 కోట్లు గ్రామానికి అందజేశామన్నారు.ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ నాడు ప్రజాసంకల్ప యాత్రలో ఇచ్చినమాట ప్రకారమే సిఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సిఎంగా జగన్‌ను,ఎంఎల్‌ఏగా గుమ్మనూరు జయరాంను గెలిపించుకుందామన్నారు.అనంతరం వైసిపి జెండాను ఆవిష్కరించి ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మెన్ గోవర్దన్,మండల కన్వీనర్ పెద్దయ్య,కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,సిఈఓ అశోక్,వైస్ ఎంపిపి రాజన్నగౌడ్, ఎంపిటిసి తిమ్మప్ప నాయకులు వేణుగోపాల్,మనోహర్‌రెడ్డి,నాయుడు,కౌలుట్ల,చంద్ర, ఎర్రిస్వామి,ప్రభాకర్ యాదవ్,పంచాయతీ కార్యదర్శి జంప్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై కర్రతో దాడి

**జూపాడుబంగ్లా, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని తర్తూరు గ్రామం సమీపంలోని బైపాస్ రోడ్డు పక్కన మంగళవారం రాత్రి కుర్వ పెద్దస్వామిపై కట్టెతో దాడి చేశారు. గ్రామానికి చెందిన కుర్వ జనార్ధన, కుర్వస్వామిలు ఇద్దరు కలిసి బైపాస్ రోడ్డు వద్ద కూర్చోని మద ్యం సేవిస్తూ మత్తులో మహిళ విషయంలో మాటమాట పెరిగి ఘర్షణకు దారితీయడంతో జనార్ధన్ కర్రతో పెద్ద స్వామిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో పెద్దస్వామి అపస్మారక స్థితిలోకి వెళ్ళడంతో చికిత్స నిమిత్తం నందికొట్కూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై బాధితుడు పెద్దస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మారుతీ శంకర్ తెలిపారు.

## నకిలీ మెడికల్ షాపులు సీజ్




**నంద్యాల,డిశంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణం లో ఐదు నకిలీ మెడికల్ షాపులను అదికారులు సీజ్ చేశారు. దుఖాణంలో బిల్లులు లేకుండా విక్రయాలు సాగిస్తున్నారని ఐదు మెడకల్ షాపులను 10రోజుల పాటు డ్రగ్ కంట్రోల్ అదికారులు సీజ్ చేశారు.డ్రగ్ అదికారుల తనికీల్లో మందులను అధిక ధరలకు అమ్మడము మెడికల్ షాప్‌ల లైసన్సు ఒకరిది వ్యాపారము చేసేది మరొకరు తనికీల్లో తేలింది, పట్టణంలో దాడులు నిర్వహించి దుఖాణాలను సీజ్ చేశారు కాని అ దుఖాణాల పేర్లు మాత్రమే గోప్యంగా ఉంచారని తెలుస్తోంది. పేర్లు బయటకు వస్తే వారి దుఖాణాలు శాస్వతముగా మూత పడతాయని ఇక మీదట ఏ వినియోగదారులు దుఖణామునకు రారని ఉద్దేశ్యము పేర్లు బయట పెట్టవద్దని డ్రగ్ అదికారులను మ్యానేజ్ చేసినట్లు సమాచారము.

## నిస్వార్థంగా సేవచేస్తున్న హోంగార్డులకు నా జోహార్లు

**- ఘనంగా 61వ హోంగార్డు అవిర్భావదినోత్సవ**

**- జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి**

**నంద్యాల క్రైం, డిసెంబరు 6, ప్రభాతవార్త :** పోలీస్‌శాఖలో ఎటువంటి ఫలితాలు ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేస్తున్న హోంగార్డులకు నా జోహార్లని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. నైపుణ్యతను పెంచుకొని పోలీస్‌శాఖకు ధీటుగా విధి నిర్వహణ చేస్తున్న సేవకులు అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. బుధవారం హోంగార్డు 61వ అవిర్భావదినోత్సవ వేడుకలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డుల సంక్షేమానికి నా వంతు కృషిచేస్తా అన్ని వేళల అండగా ఉంటానని తెలిపారు. పోలీస్‌సిబ్బందితో పోలిస్తే హోంగార్డులకు ఎన్నో సౌకర్యాలు తక్కువగా ఉన్నప్పటికి కొన్ని సందర్భాల్లో వత్తిడిని మించి సేవచేస్తున్నారన్నారు. జిల్లాలో 496 హోంగార్డులు శాంతిభద్రత పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, క్రైం, లా అండ్ అర్డర్ డ్యూటి, డ్రైవర్స్, కంప్యూటర్ అపరేటర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల యందు దేవాలయ భద్రత టెక్నికల్ కేటగిరిల యందు పనిచేస్తున్నారన్నారు. మరికొన్ని పోలీస్‌స్టేషన్లలో సిబ్బంది కొరత ఉన్నప్పటికి విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని రాజీపడకుండా విధులు నిర్వహిస్తున్నారని అందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. 1962 చైనాతో యుద్ధం తరువాత జనరల్ కరియప్ప సేవాదళాలుగా ఇన్‌ఫార్మర్ వ్యవస్థగా ఉన్న దళాలను కేంద్రీకృతం చేసి దేశమంతటా హోంగార్డు అనే వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని వీరు వివిధ



పోలీస్ విభాగాల్లో సేవలు చేస్తున్నారన్నారు. యాక్సిస్ బ్యాంకు ద్వారా రూ.3 లక్షలు వాయిదా పద్దతుల్లో చెల్లించే వ్యక్తిగత రుణం రుణపాయ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ఏవరైనా యాక్సిడెంట్‌లో మరణిస్తే వేల్ఫేర్ ఫౌండ్ రూ.20 వేలు, రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా వర్తిస్తాయన్నారు. హోంగార్డు పిల్లలకు జిల్లాలోని అన్నిస్కూల్స్ యందు 20 శాతం ఫీజు తగ్గించే విధంగా స్కూల్‌యాజమాన్యంతో ఒప్పించడం జరిగిందన్నారు. కానిస్టేబుల్ నియామకంలో కూడ వయోపరిమితి 37 శాతం వరకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. వివిధ కారణాల వల్ల మరణించిన ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామకాల ద్వారా ఇంట్లో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వడం కూడ జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఎస్పీడిఎస్పీ సంతోష్‌బాబు, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు,ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేత్కరు 67వ వర్దంతి - నివాల్లు అర్పించిన కాటసాని



**నంద్యాల,డిశంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి :** రాజ్యాంగ నిర్మాత డాక్టరు బిఅర అంబేత్కరు 67వ వర్దంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుగగా పాణ్యంలో కాటసానిరాంభూపాల్‌రెడ్డి అంబేత్కరు విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అలాగే నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రము వద్ద ఉన్న అంబేత్కరు విగ్రమానికి ప్రజాసంఘాలు, నాయకులు విద్యార్థిసంఘాల నాయకులు పూలమాల వేసి నివాల్లు అర్పించారు. అలాగే కోవెలకుంట్ల పట్టణంలోని కోరియల్ సెంటరులో ఏర్పాటు చేసిన అంబేత్కరు చిత్ర పటానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాల్లు అర్పించారు.ఈసందర్బముగా కాటసానా మాట్లాడుతూ అంబేత్కరు మనందరికి మార్గదర్శకము కావాలని యువత అయన బాటలో నడువాలని కోరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం : ఎంఎల్‌ఏ



**మంత్రాలయం,డిసెంబర్ 6,ప్రభాత వార్త:** నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి తప్పకుండా న్యా యం చేస్తా మని ఎంఎల్‌ఏ వై.బాలనా గిరెడ్డి అన్నారు.బుధవారం గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో భాగంగా రాఘవేంద్రపురం లో రెండవరోజు ఎంఎల్‌ఏ పర్యటించారు.ప్రజలు నివాసం ఉంటున్న ప్రతి ఇంటిని సందర్శించారు.ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా ఇంటి స్థలాలు లేనివారికి జగనన్న కాలనీలో రెండవ విడతలో అందించి నాయ్యం చేస్తామన్నారు.ముందుగా ఎంఎల్‌ఏకు,వైసిపి యువనేత ప్రదీప్‌రెడ్డికి వైసిపి నాయకులు బొంబాయి శివ ఆధ్వర్యంలో దుశ్శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఎంఎల్‌ఏ ఇంటింటికీ తిరుగుతున్న సమయంలో బలిజ మల్లమ్మ అనే వృద్దురాలి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం రూ.5000 ప్రదీప్‌రెడ్డి అందజేశారు.అదేవిధంగా ముల్లా శేఖున్‌బీ పూరిగుడిసె శిథిలావస్థకు చేరడంతో ప్రదీప్‌రెడ్డి ఈ మహిళకు గుడిసెను తొలగించి ఉచితంగా రేకులషెడ్డును వేయిస్తామన్నారు.గతంలో వైసిపిలో ఉన్న అశోక్‌రెడ్డి కొంతమందికి ప్లాట్లు అవసరం లేదని చెప్పారని మరలా టిడిపి తరుపున ప్రచారం చేయడానికి వస్తున్నారని ఇలాంటి వారి మాటలు నమ్మి మోస పోవద్దనిఎంఎల్‌ఏ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,సర్పంచ్ భీమయ్య, ఎంపిడిఓ మణిమంజరి,సిఐ శ్రీనివాసులు,ఎస్‌ఐ వేణుగోపాల్‌రాజు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి,ఎపిఎం జయశ్రీ,ఏఓ గణేష్,వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున,పెట్రోల్ బంకు శీను,వైస్ ఎంపిపి రాఘవేంద్ర,సచివాలయ కో-కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి,ఉప సర్పంచ్ పరమేష్,ఎంపిటిసి వెంకటేష్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల పట్ల కంస పాత్ర పోషిస్తున్న వైయస్ జగన్ - బిటి నాయుడు



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని కార్యక్రమాన్ని బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కర్నూలు పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు ధరూర్ జేమ్స్ అధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి టిడిపి పార్లమెంటు అధ్యక్షులు బిటి నాయుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా బిటి నాయుడు మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు మహాత్మజ్యోతిరావు పూలే గారు గురువువగా భావించే అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఎన్‌టిరామారావు టిడిపి పార్టీ పెట్టినప్పుడు డా.బాబా సాహేబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా టిడిపి పార్టీ పనిచేస్తుందన్నారు. ఆయ ఏ ఉద్దేశ్యంతో రాజ్యాంగాన్ని రచించారో ఖచ్చితంగా ఆ ఉద్దేశాన్ని నేరవేరుస్తానని హామి ఇస్తు నేరవేర్చారన్నారు. ఎన్‌టిఆర్ వారసుడిగా వచ్చిన టిడిపి అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు కూడ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కృషిచేస్తున్నారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్లను కల్పిస్తు టిడిపి బైలాలో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు పార్టీ పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి దళితులే నాశ్వాస, నా ధ్యాస అని మేన మామ అని చెప్పుకుంటున్నారు కానీ దళితులకు చేసింది ఏమిలేదన్నారు. 27 ఎస్సీ సంక్షేమ పథకాలను రద్దుచేసిన ఘనత జగన్‌దే అన్నారు. కార్యక్రమంలో పోతురాజు రవికుమార్, రెడ్డిపోగు బజారి, నంద్యాల నాగేంద్ర, బషీర్ అహమ్మద్, మహేష్‌గౌడ్, ఎస్ అబ్బాస్, నాగరాజు యాదవ్, సత్రం రామకృష్ణుడు, హనుమంతరాయ చౌదరి, యు ప్రసాద్ ఉమర్ బాష, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్‌కు నివాళిలు అర్పించిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు,డిసెంబర్ 6,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి సంధర్భంగా నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ఆయన విగ్రహానికి పూలమాల ఘనంగా నివాళీలు అర్పించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించడం ద్వారా నేడు బడుగు బలహీన వర్గాలలో ఎంతో ఉన్నత పదవులు, సమాజంలో ఒక గుర్తింపు వచ్చిందన్నారు. ప్రతి ఆయన అడుగుజాడలలో నడవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, కౌన్సిలర్లు మొల్ల జాకీర్‌హుశ్శేన్, ధర్మారెడ్డి, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి డా.వనజ, జిల్లా కార్యవర్గ సభ్యులుషేక్ ఇనయాతుల్లా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సగినేల వెంకటరమణ,జిల్లా విజిలెన్స్



మానిటరింగ్ కమిటీ సభ్యులు దిలీఫ్‌రాజు, నాయకులు హరిసర్వోత్తమరెడ్డి, తమ్మడపల్లి విక్టర్, జాన్, కొనిదేల భాస్కర్‌రెడ్డి, ముజీబ్, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

## అధికారం ఎన్ని రోజులంటు లెక్కపెట్టుకుంటున్న సియం - గడ్డం



**నంద్యాల, డిశంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి :** ఒక్క చాన్సు ఇవ్వాలంటు అదికారము చేపట్టి దుర్మార్గపు పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన అదికారులు ఎన్ని రోజలుంటాయో అంటు రోజులు లెక్క పెట్టుకుంటున్నారని తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి అరోపించారు. బుదవారము అయన ప్రభాతవార్తప్రతినిధితో మాట్లాడుతూ జగన్కు ఓటమి భయం పట్టుకుందిని చంద్రబాబును జైలుకు పంపిన పిదప మారిన రాజకీయాల గురి ంచి అరా తీశారు అందులో అయన అదికారునకు రోజులు దగ్గర పడ్డాయని రిపోర్టు రావడముతో అయనకు భయం పుట్టుకుందన్నారు. ముఖ్యంగా అయన గురువు సహచరుడైన కెసిఅర్ ఓటమి చెందిన ఫాంహౌసులో కూర్చున్నాడని రాబోవు రోజుల్లో తాను ఏమిటిని అదికారము ఎన్ని రోజులంటు లెక్కిస్తున్నాడని అరోపించారు. బాబు జైలు నుండి వచ్చి అనేక అవాంతరాలను ఎదుర్కొని నిలబడి తాను ఉన్నాంటు పార్టిశ్రేణులకు మరియు తెలుగు ప్రజానికానికి భరోసా కల్పిస్తు అలాగే యువనాయకుడు లోకేష్ మళ్లి యువగళము మొదలు పెట్టడముతో వైసిపి వనకు పుట్టిందని అరోపించారు.పక్క రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు అదికారంలో ఉన్నంత వరకు అన్ని హక్కులను వారికి కట్టబెట్టి వారు అదికారములో లేని సందర్భముగా తానేదో సాదించానంటూ కోస్తా ప్రాంత ప్రజలను మభ్యపెట్టాలనే ప్రయత్నము చేసి విఫలమై జల వనరులపై (నాగర్జునసాగరుజలాశయంపై) ఉన్నటువంటి అదికారాన్ని కేంద్రానికి పూర్తిగా అప్పచెప్పడము జరిగింది.త్రాగడానికి నీళ్ల లేని పరిస్థితుల్లో రాయలసీమ ఉండగా తెలుగు దేశం హాయాంలో దాదాపుగా పూర్తిఅయిన అవుకు టెన్నల్ ను తాను ఏదో ఈ ప్రాంతానికి చేశాను అంటూ లేనిపోని డాంబికం ప్రదర్శిస్తూ నీళ్ల లేని సందర్బముగలో జాతికి అంకితము చేయడము ప్రస్తుత సియంకు మాత్రమే సాద్యమన్నారు. విత్తన వేయవలసిన సమయంలో కరువు తాండవము చేసి పంటలు పండక ప్రజలకు త్రాగడానికి నీరు లేక ఇబ్బందులు పడుతుండగా ఇప్పుడు తుపాన రూపంలో ఉన్న పంటలనునాశనము చేస్తు ప్రకృతి కూడా నీ పరిపాలనకు సహకరించడము లేదని విమర్శించారు.కరువు మండలాల పరిస్థితులను కేంద్రానికి తెలియ పరచకుండా ప్రతి సంవత్సరము కేంద్ర ప్రభుత్వం కరువు మండలాలకు చేస్తున్నటువంటి అర్దిక సహాయాన్ని సైతము మీ యొక్క పాలనలో ఎటువంటి లోటుపాట్లు లేవంటూ చూపించుకొనుటకై కరువు మండలలోని ప్రజలకు తీరని అన్యాయం చేస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు.

## అయ్యా అంబేద్కరా నీవైనా మా సమస్యలు తీర్చయ్యా..



:-అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రం అందించిన అంగన్‌వాడీలు..

**కోసిగి, డిసెంబరు 6, ప్రభాతవార్త :** అయ్యా అంబేద్కరా మా సమస్యలను నీవైనా తీర్చు.. ప్రభుత్వానికి కళ్ల తెరుపించు అంటూ అంబేద్కర్ చిత్రపటానికి అంగన్‌వాడీ కార్యకర్తలు వినతి పత్రాన్ని అందించి నిరసన తెలిపారు.. బుధవారం బిఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించిన అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యలను పట్టించుకోవాలని కోరారు.. అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలు పరిష్కా రించాలని అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభు త్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు..గతంలో పాదయాత్ర సమ యంలో జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు పక్క రాష్ట్రంలో కంటే రెండింతలు జీతాలు పెంచుతామని చెప్పి గద్దె నెక్కిన తరువాత ఆ ఊసే మరిచిపోయి అంగన్‌వాడీలను బజారుకు ఈడ్చారన్నారు..ఇప్పటికైన ప్రభుత్వం కళ్ల తెరచి అంగన్‌వాడీలు చేస్తున్న పనులకు కనీసం రూ.26 వేల జీతాలను పెంచి వారిని ఆదుకోవాలని కోరారు. తమ సమస్యలు పట్టించుకోక పోతే ఈ నెల 8వ తేది నుండి నిరవధిక సమ్మె చేపట్టుతామ న్నారు.. అందుకే భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ తమ సమస్యలు పరిష్కారించేలా రాష్ట్ర ప్రభుత్వం కళ్ల తెరిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి నాయకులు హెప్సిబారాణి, లూసమ్మ, వర లక్ష్మి, సిఐటియు నాయకులు రాముడు, వీరేష్, అంగన్‌వాడీలు వంద గల్లు లక్ష్మి, దేవి, ఉమా, నాగమణి, రాణి,లక్ష్మి, పాల్గొన్నారు..

## ఆత్మహత్యకు పాల్పడిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి



**కొలిమిగుండ్ల,డిసెంబర్6,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలం లోని కల్వటాల గ్రామం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న మహబూబ్ పీరా(31) ఆత్మహత్యకు పాల్పడ్డారు.దీంతో కల్వటాల గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.ఎస్‌ఐ రమేష్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మహబూబ్ పీరా బెంగుళూరు లో ఓ ప్రైవేట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.ఇటీవలే చెల్లెలి పెళ్లి కోసం గ్రామానికి చేరుకున్న మహబూబ్ పీరా కుటుంబంలో నెలకొన్న ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిపారు.మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరులేని సమయంలో విషపు గుళికలు మింగి తీవ్ర అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అతన్ని తాడిపత్రికి తరలించారు.అయితే చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మృతి చెందినట్లు కొలిమిగుండ్ల ఎస్‌ఐ రమేష్‌రెడ్డి తెలిపారు.దీని పై కేసు నమోదు చేసి దరా ్యప్తు చేస్తున్నమన్నారు.

## పందికోన రిజర్వాయర్ పెండింగ్ పనుల నిర్లక్ష్యానికి బిజెపి నిరసన ర్యాలీ



**కర్నూలు విద్య, డిసెంబరు 6, ప్రభాతవార్త:** కృష్ణ, తుంగభద్ర నదులు రాయలసీమ ద్వారా గల గల ప్రవహిస్తున్నప్పటికి రాయలసీమ తాగునీటికి, సాగునీటికి అలమటిస్తుందని బిజెపి పత్తికొండ అసెంబ్లీ కన్వీనర్ రంజీత్ కర్ణి అవేదన వ్యక్తం చేశారు. బుధవారం పత్తికొండ నియోజకవర్గంలోని పందికోన రిజర్వాయర్‌ను బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ ముఖ్య అతిథిగా బిజెపి పత్తికొండ అసెంబ్లీ కన్వీనర్ రంజిత్ కర్ణి అధ్వర్యంలో బిజెపి నాయకులు, రైతులు పందికోన రిజర్వాయర్ సమస్యలపై అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్డీఓ అఫీసు వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డీఓకు వినతిపత్రం అందజేసి రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈసందర్భంగా రంజీత్ కర్ణి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పందికోన రిజర్వాయర్ నుంచి సాగునీరు అందించాలి ఇప్పటికే సుమారు 18 సంవత్సరాలు పూర్తి అయినప్పటికి కేవలం 1.126 టిఎంసిలు సామార్థ్యం కలిగిన పందికోన రిజర్వాయర్ పనులు ఇంకా పూర్తికాకపోవడం దురదృష్టకరమన్నారు. ఈసందర్భంగా రంజిత్ కర్ణి ఎమ్మెల్యే శ్రీదేవమ్మకి పత్తికొండ ప్రజల తరుపున మీడియా సమక్షంలో సవాల్ విసిరారు. కరువుపీడిత భూములను సస్యశ్యామలం చేస్తామని చేపట్టిన హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పనులు వైసీపీ ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందని ఎమ్మెల్యే సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం జిఓ నం.365 జారీచేసి 2025 వరుకు హంద్రీనీవా ప్రాజెక్టు పెండింగ్ పనులు నిలిపివేసిన వైసీపీ ఎమ్మెల్యే ఎందుకు నోరుపెదపడం లేదు?పందికోన రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో నీటిని నింపకుండా కాలువద్వారా రిజర్వాయర్‌లోకి వచ్చే స్లూయిస్‌ను ఎందుకు ముసివేశారా తక్షణమే మూసివేసిన స్లూయిస్‌ను తెరువకపోతే పెద్ద ఎత్తున రైతాంగాన్ని సమీకరించి స్లూయిస్‌ను తెరిచి పందికోన రిజర్వాయర్‌కు నీటిని మల్లించెందుకు సిద్దంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ మల్లేష్‌నాయుడు, పత్తికొండ అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్‌నాయుడు, దండి మల్లిఖార్జున, పూల మల్లిఖార్జున, అరబోలు చంద్రశేఖర్, నరసప్ప, గోవర్ధనాయుడు, బ్రహ్మయ్య, లక్ష్మణస్వామి సురేంద్ర, నరేష్, నాగ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌ఏ చేతులమీదుగా భూపట్టాలు పంపిణీ



**పెద్దకడబూరు,డిసెంబర్ 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పులికనుమ, బాపులదొడ్డి, గవిగట్టు, చిన్నతుంబళం,ముచ్చుగిరి,నౌలేకల్ గ్రామాలకు సంబంధించిన 8వ విడతలో భూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా అసైన్డ్ భూములున్న వారికి భూపట్టాలను బుధవారం మంత్రాలయం ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు అన్ని హక్కులు కల్పిస్తూ భూపట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు.తద్వారా ఎంతోమంది పేదలకు మేలు జరిగిందన్నారు.భూహక్కు పత్రాల వలన రైతులకు సర్వ హక్కులు ఉంటాయన్నారు.వైసిపి అధికారం చేపట్టిన తరువాత ఎన్నో సం.లుగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించామన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పురుషోత్తంరెడ్డి, రాంమోహన్‌రెడ్డి,చంద్రశేఖ ర్‌రెడ్డి,తహశిల్దార్ వీరేంద్రగౌడ్,ఆర్‌ఐ మహేష్,సర్పంచ్‌లు నాగరాజు,చిన్న మహదేవ, పల్లవి నరేష్,హనుమంతు,చంద్రశేఖర్,ఈరన్న విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను పాటిద్దాం - డీఆర్‌ఓ పుల్లయ్య



**నంద్యాల, డిసెంబరు 06, ప్రభాతవార్త:** బాబాసాహెబ్ డా.బీఆర్ అంబేద్కర్ ఆశయాలను పాటిద్దామని అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం వల్లనే దేశంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుభిక్షంగా ఉన్నాయని జిల్లా రెవిన్యూ అధికారి బిజ్జం పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం బొమ్మలసత్రంలో డా.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తూ అందరిని ఆర్థికంగా, సామాజికంగా, ఉన్నతస్థాయిలో ఉంచాలని ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మున్సిపల్ ఛైర్మెన్ మాబున్నీసా, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, బహుజన సంఘాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## సిఎం జగనన్నతో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి,డిసెంబర్6,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న),వైఎస్ భారతితో కలిసి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి బుధవారం విజయవాడలో ఓ వివాహ వేడుకలో పాల్గొన్నారు.నగరంలోని బృందావన్ కాలనీలో గల ఏ కన్వెన్షన్ సెంటర్‌లో సిఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్,శాసనమండలి సభ్యులు తలశిల రఘురాం కుమార్తె వివాహ వేడుకల్లో సిఎం కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి సిఎం జగనన్నను,వైఎస్ భారతిని మర్యాదపూర్వకంగా కలిశారు.సిఎం జగనన్న ఎమ్మెల్యే శ్రీదేవిని బాగున్నావా అక్క అని అప్యాయంగా పలకరించి నూతన వధువరూలను ఆశీర్వదించారు.



ఈ కార ్యక్రమంలో స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, అమలాపురం ఎంపి చింతా అనురాధ,శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి,గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ ఫాతిమా,వైకాపా నాయకురాలు భువనేశ్వర మ్మ,ఐఏఎస్ అధికారులు,రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,పార్టీ శ్రేణులు తదతరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో సవరణ డాక్యుమెంట్లను ఫైల్ చేయండి

**-జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్**



**ఆళ్లగడ్డ, డిసెంబరు 6,ప్రభాతవార్త:** ప్రత్యేక ఓటర్ల సవరణ ద్వారా స్వీకరించిన ధరఖాస్తులను ఎన్నికల సంఘం సూచించిన ధృవపత్రాలు సమరి ్పంచిన పిదప ఓటర్ల జాబితాలో నమోదు చేస్తు సంబంధిత పత్రాలను ఫైల్ చేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ బూత్‌స్థాయి అధికారులను అదేశించారు. బుధవారం ఆళ్లగడ్డ మండల తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితాలో కొత్తగా నమోదుకు ఫార ం-6 తొలగింపులకు ఫారం-7, మార్పు చెర్పులకు ఫారం-8 ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. చెక్‌లిస్టు ప్రకారం సంబంధిత డాక్యుమెంట ్లను ఫైల్ చేస్తు ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని మరణించిన ఓటర్లకు సంబంధిత ధృవపత్రాలు లేనిపక్షంలో పంచనామాలు నిర్వహించిన సంబంధత పత్రాలు ఫైల్ చేసుకొని ఓటర్ల జాబితాలో తొలగించాలన్నారు. ఒకే కుటుంబంలో 10 మంది ఓటర్లకు మించి ఉన్న కుంటుబాలను జాగ్రత్తగా పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అదేశించారు. అన్‌లైన్‌లో స్వీకరించిన ధరఖాస్తులను ఎన్నికల నిబంధనల మేరకు పూర్తిస్థాయి సమాచారాన్ని ప్రొఫార్మలో పూరి ంచాలన్నారు. ఓటర్ల జాబితాలో మిస్‌మ్యాచింగ్ చిరునామాలపై అన్‌లైన్‌లో యాప్ ద్వారా ఓపెన్ చేసి పరిశీలించారు. మండల కార్యాలయంలో పరిశీలించిన పత్రాల మేరక సమీపంలోని ఓటర్ల ఇంటికి స్వయంగా వెళ్లి పరిశీలిస్తు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మీషన్ల పనితీరుపై బిఎల్‌ఓలకు రాజకీయ పార్టీల నాయకులకు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్నికల సిబ్బందిని అదేశించారు. మార్గమధ్యలో బడికి వెళ్ళని పిల్లలపై అరాతీస్తు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యార్థికారిని అదేశించారు. అలాగే జగనన్న విద్యాకానుక కిట్లను కూడ పంపిణి చేయాలని ఆయన అదేశించారు.

## భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీకి చర్యలు

**గడివేముల, డిసెంబర్06, ప్రభాతవార్త;** భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ చేసేలా జిల్లా కలెక్టర్ సృజన చర్యలు తీసుకున్నారని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కొర్రపోలూరు గ్రామంలోని ప్రభుత్వ భూములు అయిన సర్వేనంబర్లు 1, 11, 12, 184, 448, 469,470, 478, 365ఈ లలో సర్వే చేసి భూమిలేని నిరుపేదలకు ఇచ్చేలా చర్యలు తీసుకుం టున్నామన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి 14వ తేదీలోపు సర్వే చేపడతామని, సర్వేలో అర్హులైన లబ్ధిదారులు పాల్గొనాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

